సుందరుని, శూటు,
దీనుబడికిపరుసొంది తనకమందిపే
పాడబడుచున్న సోడా గ్లాసు
మూత్రపిండములకు
దగ్గిరియుంటలో కార్బొనేటెడ్ గ్లాసు యూరప్రస్తు
కొప్పుపూరు(ఎం) గుంటూరుజిల్లా
(HO) A. బాబిరియుంటలో ఫోటోగ్రాఫిక్ అండ్ ప్రెసిలో స్టోరును.
పాత్రుకొండ, విజయవాడ.1. ఫోన్: 728.

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 42

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
మూత్రవ్యాధులను, వార్ధక్య సంబంధమైన వ్యాధులను నశింపజేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
18/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్,
కలకత్తా - 1.

బుధవారం 13-5-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

కాశ్మీర్ పైమండలిచర్చలో పాక్ మంత్రిపాతపాట

ముస్లింలను భారత్‌లో హతమార్చి వేస్తున్నారని భుట్టో వికృతారోపణ

ముఖాముఖి చర్చలు లాభంలేదట; మధ్యవర్తిత్వమే మార్గమట; మంగళవారానికి చర్చ వాయిదా

సమితికార్యాలయం, (న్యూయార్క్), మే 12 :

భారతప్రతినిధి ప్రసంగంలో ఆగ్రహంతోపాటు నైరాశ్య భావంతో గూడిన ఒకవిధమైన దుస్సాహసంగా చరమైనదని, పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో, నిన్న భద్రతామండలి తిరిగి సమావేశమైనప్పుడు, భారతప్రతినిధి శ్రీ చాగ్లా వాదానికి సమాధానంగా పేర్కొన్నారు.

శ్రీ భుట్టో తమ సమాధానంలో భారతదేశంపైగలఉక్రోషాన్నంతా వెళ్ళగక్కారు. ఇంకా భారతప్రతినిధివర్గం నాయకుడు శ్రీ చాగ్లాపై వ్యక్తిగత విమర్శలతోగూడా దిగారు.

మొత్తం గంటన్నరసేపుచేసిన తమ ప్రసంగంలో అంతా పాడిన పాట తప్ప పాకిస్తాన్ ప్రతినిధి యిప్పుడు కొత్తగా సూచించిన విషయమేదీలేదు.

కాశ్మీర్ వివాదాన్ని చర్చిస్తున్న భద్రతామండలి. శ్రీ భుట్టో ప్రసంగించిన అనంతరం తిరిగి మంగళవారంవాటికి వాయిదా పడ్డది.

భారత విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా ప్రకటనలో వివాదాస్పదమైన ఆరోపణలు చేశారా ఉన్నాయనీ. ఆయన సమాధానం స్పష్టంగా ఉండాలని పాకిస్తానీలు ఆశించటం సహజమని శ్రీ భుట్టో చెప్పారు.

తన "పరిస్థితి వేరంటెవుతూ యీ సమస్య పరిష్కారం కాకుండా చూడటమే ఆయన అభిలాషని, పత్యేకం, న్యాయమైన పరిష్కారాన్ని సాధించాలని వత్తిడిచేయటమే తన కర్తవ్యమని ఆయన తెలిపారు.

ఈ సమస్య మూలంగా తటస్థిస్తున్న మానవ బాధని, కాశ్మీర్ ప్రజల కోర్కెను గమనించినప్పుడు తన నిర్ణీత వైఖరినుంచి మళ్లించటం ఎవరికీ సాధ్యంకాదన్నారు.

పాకిస్తాన్‌ను అపఖ్యాతిపాలు చేయటంలోను భద్రతామండలిని తికమకపరచటంలోను భారతప్రతినిధి ఎంతో స్వాతంత్ర్యాని అనుభవించారంటూ అయితే విషయాన్ని తిన్నగా ప్రస్తావించాలని పాకిస్తాన్‌కు ఉత్తరువులున్నాయనీ ఆయన అన్నారు.

చైనాతోను సీటో, సెంటోలాంటి సైనిక కూటాలతోను పాకిస్తాన్‌కు గల సంబంధాలను భారత ప్రతినిధి ప్రస్తావించారనీ యిటీవలి జకర్తా సంఘటనలను గూడా ఆయన ఉదహరించారనీ చెపుతూ ఇందులో ఆయన ఉద్దేశ్యం ఏమిటో తెలుస్తూనే ఉన్నదని శ్రీ భుట్టో చెప్పారు. భద్రతామండలిలో జరుగుతున్న కాశ్మీర్ చర్చను గందరగోళంచేయటమే ఆయన ఆలోచన అన్నారు.

గతవారం చేసిన తన తొలిప్రకటనలో మతకల్లోలాలను ఆయన ప్రస్తావించినట్లు చెప్పబడి, ఆయన కావాలని చేసినవని అన్నారు. భారత ముస్లింలపరిస్థితిపై భారత పాకిస్తాన్ దేశీయాంగమంత్రులు సమాలోచనలు జరిపివున్నారనీ, వారికృషిని మమ్మ చేశారనీ గాని మతఉద్రేకాలను రెచ్చగొట్టాలని గాని ఆయన సంకల్పించలేదనీ అయినా యీ ఉద్రేకాలను రెచ్చగొట్టేందుకు ఆయన పరమ మూర్ఖంగా యత్నించారనీ శ్రీ భుట్టో చెప్పారు.

భారత్‌లోని వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా తూర్పుభాగంలో ముస్లింల పురుషులు, స్త్రీలు, పిల్లల మూకఉమ్మడి హత్యలు జరిగినట్లు ప్రపంచంఅంతటికీ తెలుసునన్నారు. తమదేశాన్ని కించపరచటానికి భారత ప్రతినిధి వ్యక్తపరచిన ఏకదేశ 'మత విషయం' సిద్ధాంతంపై ఏర్పడ్డదనే ఆరోపణ చేయటానికి దారితీసిందని పాకిస్తాన్ ప్రతినిధి తెలిపారు. సమానత్వంకోసం దక్షిణాఫ్రికా కొనసాగిస్తున్న పోరాటానికి యిది అవమానకరమన్నారు.

ఇస్లాం సిద్ధాంతం మధ్యకాలంనాటిదనీ అభివృద్ధినిరోధకమనీ శ్రీ చాగ్లా భావిస్తున్నారన్నారు.

ఈ సందర్భంలో ఆయన భారత కులవ్యవస్థను విమర్శిస్తూ మానవ అవమర్యాదే దాని ప్రతిదికి అన్నారు. పాకిస్తాన్ సృష్టికి మత వివక్షతో కారణమైతే అడ్డుకు ఉపఖండంలోని ముస్లింలు దానికి గురి అయినవారుగాని, దానిని తయారుచేసినవారు కావన్నారు.

క్రైస్తవులను హింసించలేదట!

పాకిస్తాన్‌లో క్రైస్తవులను హింసించారనటం సరికాదన్నారు.

భారతదేశంలో మతకలహాలప్పుడు అనేక ఘోరాలు జరిగిట్లు పత్రికల్లో వచ్చిన ఆరోపణలను పాకిస్తాన్ ప్రతినిధి ఉదహరించారు.

శ్రీ భుట్టో పీకరువుపెట్టిన యీ దౌర్జన్యకర్మల్లో గర్భిణీ స్త్రీల హత్య యువతుల మానభంగాల్లాంటి ఆరోపణలుగూడా ఉన్నాయి.

భారత రాజకీయజీవితంలో వ్యవస్థీకృతమైన రాజకీయపార్టీలు కొన్ని ఉన్నాయనీ వాటికి కొంత పైనిక పగులేదా సంతసైన్యాలుగూడా ఉన్నాయనీ అయిదుకోట్ల ముస్లిం అల్పసంఖ్యాకులను మొత్తంగా తరిమివేయటమో లేదా బలవంతంద్వారా మొత్తం ముస్లింలను హతమార్చటమో వాటిధ్యేయమనీ పాకిస్తాన్ ప్రతినిధి దిలియజేశారు.

పాక్ లౌకికప్రధానమైన దేశమట

తనదేశం బహుభాషా సమాజంతో గూడిన లౌకిక రాజ్యమనీ, ముస్లింలను తరిమివేయాలన్న భారత విధానమే యీ మత సమస్యకు ప్రధాన కారణమనీ శ్రీ భుట్టో తెలిపారు.

నాగుల ప్రస్తావన

భారతదేశంలోని తూర్పు భాగంలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న నాగుల చిత్రహింసపై భారత ప్రతినిధి మౌనం వహించారని ఆయన అన్నారు.

నాగుల్లోని యీ పాపపు ప్రవృత్తిని అణచి వేయటానికి భారతదేశం యింత నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నా, ఆ ప్రజలు ప్రతిఘటిస్తూనే వున్నారన్నారు.

సీటో, సెంటో రక్షణ ఒడంబడికంతో పాకిస్తాన్ సంబంధాలను, చైనాతో తెలిమిని గురించి చాగ్లాచేసిన ప్రకటనలను ప్రస్తావించి భారతదేశం, ఎంతకూ ఒక్క పాకిస్తాన్‌ను గురించే కలవరపడుతున్నట్లు కనిపిస్తుంది గాని, చైనాతో మామూలు సంబంధాలు ఏర్పాటుచేసుకొన గోరుతున్న యితర దేశాల సంగతి పట్టినట్లు లేదన్నారు.

శ్రీ చాగ్లాను, ఆయనదేశం చేస్తున్నవని ఏమిటని ప్రశ్నించ గోరుతున్నానని శ్రీ భుట్టో తెలిపారు. భారతదేశం ఒక పాదాన్ని కమ్యూనిస్టు శిబిరంలోను, వేరొక పాదాన్ని పాశ్చాత్య శిబిరంలోనువుంచి ఉభయులకు తాళంవేస్తూ, ఉభయపక్షాలనుంచి ఆయుధాలు స్వీకరిస్తున్నదని పాకిస్తాన్ ప్రతినిధి తెలిపారు.

చైనా ముప్పుతో ప్రమేయం లేదట

భారతదేశానికి చైనా ముప్పునుగురించి తదితర అంశాలను గురించి శ్రీ చాగ్లా ప్రస్తావించిన సావత్యాన్ని శ్రీ భుట్టో నిరాకరించారు. జకార్తా సమావేశంలో పాకిస్తాన్ నిర్వహించిన పాత్రలోని ఆంతర్యాన్ని శ్రీ చాగ్లా బయల్పరచిన తీరునుగూడా ఆయన తిరస్కరించారు.

మలేషియాకు 'పిశాచం తన శత్రువుగా' ప్రవేశమివ్వాలని చెప్పి పాకిస్తాన్ బలవరచిందని ఆయన చెప్పుకున్నారు. దక్షిణాఫ్రికాకు సరుకు ఎగుమతిచేస్తున్నది. 'భారతదేశమని చెప్పి దక్షిణాఫ్రికాతో పాకిస్తాన్ వ్యాపారాన్ని ఆయన సమర్థించారు.

కాంగ్రెస్ ముస్లింలు "ప్రదర్శనకోసం ఉద్దేశించబడిన పిల్లల"ని భారత పార్లమెంటులో ఒక సభ్యుడుచేసిన విమర్శను అనుమతితో శ్రీ భుట్టో ఉదహరించారు.

పాక్ దురాక్రమణ : భారత వాదం దాటివేత

పాకిస్తాన్ దురాక్రమణను గురించిన భారతవాదానికి శ్రీ భుట్టో సమాధానం చెప్పకుండా దాటివేశారు.

పైనిక చర్యలద్వారా బాగర్వాల్‌లోని క్రైస్తవ అల్పసంఖ్యాకులను భారతదేశం తుడిచిపెడుతున్న దనిగూడా శ్రీ భుట్టో ఆరోపించారు.

షేక్ అబ్దుల్లాను భద్రతామండలి ముందుకు అప్పగించాలనే తమ వెనుకటి సూచనను ఆయన పునరుద్ఘాటించారు. ఇంకా కాశ్మీర్ వివాదంతో సంబంధముఉన్న చేరిక, స్వయంనిర్ణయము, జనవాక్యసేకరణ, కాలహరణము, లీనీకరణ. శాంతియుత పరిష్కారానికి సంప్రదింపులు మొదలైన పదజాలాన్ని ఆయన ఏకరువు పెట్టారు.

భారతదేశంలో అయిదుకోట్ల మంది ముస్లింలు మృత్యుభయంతో జీవయాత్ర సాగిస్తున్నారన్న శ్రీ ఫ్రాంక్ ఆంతోనీ, జయప్రకాష్ నారాయణ్ల ప్రకటనలను పాకిస్తాన్ ప్రతినిధి ప్రస్తావించారు.

ప్రత్యక్ష సంప్రదింపులకు భుట్టో నిరాకృతి

భారత పాకిస్తాన్‌ల సమస్యలు, మూడవ పార్టీ ప్రమేయం లేకుండా ఉత్తమ వాతావరణంలో ప్రత్యక్ష సంప్రదింపులద్వారా మాత్రమే పరిష్కారం కాగలన్న భారత్ సూచనను శ్రీ భుట్టో తిరస్కరించారు.

ఈ వివాదం, శాంతియుతము, గౌరవప్రదమైన పద్ధతిలో సత్వరం పరిష్కారమైతే తప్ప ఉత్తమ వాతావరణం నెలకొనగలదని ఆశించటం పట్టిభ్రమ అన్నారు.

శ్రీ భుట్టో ప్రసంగంలో చాలా భాగం పడినపాటుగా ఉండి సభ్యులకు విసుగెత్తించింది. వెనుకటి సమావేశాల్లో శ్రీ భుట్టో శ్రీ చాగ్లాల ప్రసంగాల్లోని ముఖ్యాంశాలను వారుకుంటూవచ్చిన బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్‌గూడా నేడు కుర్చీకి అనుకొని మెదలకుండా కూర్చున్నారు, కొంతసేపటికి తన స్థానంలోనుంచి లేచి గాలరీలోని కొందరు దౌత్య ప్రతినిధులతో మాట్లాడ టానికి ఆయనవెళ్లారు.



ఇది కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశం 7 వ తేదీన జరిగినప్పటి చిత్రం. ప్రధాని నెహ్రూ, పార్టీ డిప్యూటీ చీఫ్‌విప్ శ్రీ జె. బి. ముఖ్యాలరావు, పార్టీ ఉపనాయకుడు శ్రీ కె. సి. రెడ్డి, శాఖలేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగార్లను ఇందులో చూడవచ్చు.

ఆంధ్రవిద్యామంత్రికి కారు ప్రమాదం

తలమీద బలమైన గాయాలు

అంబాలా, మే 12 :

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నిన్న రాత్రి నంగల్‌కు 22 మైళ్ళ దూరంలోని కీరాట్‌పూర్ దగ్గర తీవ్రమైన కారు ప్రమాదానికి గురిఅయినట్లు ఇక్కడికి అందిన అధికార వర్తమానముద్వారా తెలుస్తోంది. ఆయనకు తలమీద బలమైనగాయాలు తగిలాయి.

వంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి నేడు హైదరాబాద్‌కు అందిన టెలిఫోన్‌వార్త ద్వారా స్పృహతప్పిస్థితిలో శ్రీ రాజును నంగల్ ఆస్పత్రిలో చేర్పినట్లు తెలుస్తున్నది. ఆయన తలకు బలమైన గాయం తగిలింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశములో పాల్గొనుటకుగాను త్రివేంద్రం వెళ్లారు.

హైదరాబాద్‌కు అందినవార్తద్వారా ప్రస్తుతము వంజాబ్‌లో పర్యటిస్తున్న శ్రీ పి.వి.జి. రాజుకు ప్రమాదము జరిగిన తరువాత గంటన్నరకు నంగల్ ఆస్పత్రిలో చేర్పినట్లు, తలకు బలమైన గాయాలు తగిలినందున ఇంకా స్పృహరానట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు సంబంధించిన ఇతర వివరాలు ఇంకా తెలియలేదు.

శ్రీమతి పి. వి. జి. రాజు విజయనగరంలో వున్నారు. ఈ సంగతిని ఆమెకు తెలియజేయవలసిందిగా కలెక్టరుకు అర్జంటు సందేశము పంపారు. మరొక సందేశాన్ని త్రివేంద్రములో వున్న ముఖ్యమంత్రికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపారు.

ఈ ప్రమాదవార్త వెంటనే రాజధానిలో వ్యాపించి అధికార, అనధికారవర్గాలలో ఆందోళన కలిగించింది.

శ్రీ రాజాలోపాటు వెంటవున్న పంజాబ్ విద్యాశాఖ ఉద్యోగి శ్రీ శర్మగూడా గాయపడ్డారు.

భక్రాడామును సందర్శించి తిరిగి వస్తూ వుండగా శ్రీ రాజు, శ్రీ శర్మ ప్రయాణం చేస్తున్న కారు కీరాట్‌పూర్ దగ్గర జారి చెట్టుకు కొట్టుకున్నట్లు తెలుస్తోంది.

ఆస్పత్రి సిబ్బందికు చండీఘడ్‌నుంచి వచ్చిన ఇద్దరు వైద్యులు డా॥ జె. సి. వర్మ, డా॥ డి. ఆర్. గులాటీలుకూడా శ్రీ రాజును పరీక్షించారు.

ఇవాళ ఉదయంవరకు శ్రీ రాజుకు స్పృహరానట్లు ఆస్పత్రి అధికారులద్వారా తెలుస్తున్నది. ప్రమాదం నిన్నరాత్రి 10-30 లకు జరిగింది.

సైప్రస్‌లో ప్రత్యేక రాజకీయాధికారి

ఈక్వెడార్ మాజీ అధ్యక్షుని నియామకం

న్యూయార్కు, మే 11: సైప్రస్‌లో సమితి ప్రత్యేక రాజకీయాధికారిగా ఈక్వెడార్ మాజీ అధ్యక్షుడు సెనర్ గాల్పిడాలాసో నియమింపబడగలరని సమితివర్గాలవారు నేడు తెలిపారు. ఈయన 1958 లో లెబనాన్‌లో సమితి పరిశీలక బృందం అధ్యక్షులుగా పనిచేశారు. 1948-52 లో ఈక్వెడార్ అధ్యక్షులుగా వున్నారు.

ఈ నియామకానికి శ్రీ లాపో తమ సమ్మతిని నేడు సమితి కార్యదర్శికి తెలియజేశారు. ఇక త్వరలో అధికార ప్రకటన వెలువడగలదు.

సైప్రస్‌లోని తూర్పుప్రాంతంలోవున్నట్టుగా 'ఫమగుస్తా'లో కాల్పులు జరిగాయి. ఇద్దరు గ్రీకులు, ఒకటర్కీజాతివాడు చనిపోయారు.

భారత్‌కు సైనిక సహాయం

న్యూఢిల్లీ, మే 12 :

వచ్చే కొద్ది సంవత్సరాలలోను భారత్‌కు సైనిక సహాయం బాగాపెంచవలసిందిగా బ్రిటన్‌ను అమెరికా వత్తిడి చేయగలదని దౌత్య వర్గాలద్వారా తెలియవచ్చింది.

దీనికితోడు ఇప్పుడు ఉన్నత అమెరికన్ అధికారులు భారత్‌కు "సెడ్‌వండర్" పోరితాస్త్రాలు, వాటికి తగిన కంట్రోలింగ్ పరికరాలు, సవ్యంగా చేయడానికి సిద్ధంగా వున్నారని సూచనగా కనపిస్తున్నది. ఇవి జెట్ ఫైటర్లతోపాటు అభివృద్ధిచేస్తారు. ఈ విమానాలు యఫ్-104 వలె వుండబోవుగాని భారత విమాన బలానికి తగిన విలువయిన ఆదనపు శక్తిగా వుంటాయి.

ఇదివరలో సైడ్‌వెండర్ అస్త్రాలను 4 గేళ్ళక్రితం అడగగా అమెరికా తోసిపుచ్చింది. ఇప్పుడు తిరిగి శ్రీ చవన్ అమెరికా సందర్శనలో కోరడం జరుగుతుంది. వచ్చే కొద్ది సంవత్సరాలలోను భారత్‌చేసే ఆయుధాల కొనుగోళ్ళకు తగునిధులు ఎలా సమకూర్చాలా? అన్న విషయమై ఆంగ్లో-అమెరికన్ చర్చలు సాగుతాయి. అమెరికా సందర్శించాక రక్షణమంత్రి శ్రీ చవన్ లండన్‌వెళ్లి బ్రిటిష్‌మంత్రులతో అధికారులతో మాట్లాడుతారు.

శ్రీ శంభుప్రసాద్

విజయవాడ, మే 12 : ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్ ఇవాళ ఉదయం కలకత్తా మెయిలులో మద్రాస్ నుండి ఇక్కడికి వచ్చారు.

మద్రాస్‌లో ఉష్ణోగ్రత 106.9 డిగ్రీలు

మద్రాస్, మే 12. ఇవాళ మద్రాస్ నగరములో నిన్నటికంటె ఒకడిగ్రీ ఎక్కువగా 106.9 డిగ్రీలు ఉష్ణోగ్రత వున్నది.

అమెరికన్ విమానంకూలి 71 మంది దుర్మరణం

మనిలా సమీపంలో సంఘటన

మనిలా, మే 12 :

నిన్న అమెరికన్ విమానబలానికి చెందిన జెట్ రవాణా విమానం ఒకటి మనిలాకు ఉత్తరంగా ఉన్న క్లార్క్ విమానస్థావరంవద్ద కూలిపోయింది. ఈ దుస్సంఘటనలో ప్రయాణికులు, సిబ్బంది సభ్యులు కలిసి మొత్తం 71 మంది మరణించారు.

విమానంలో 73 మంది ప్రయాణికులు 10 మంది సిబ్బంది సభ్యులు ఉన్నారు. వారిలో చాలామంది విమాన బలానికి చెందిన సైనికోద్యోగులని భావింపబడు తున్నది.

ఈ విమాన ప్రమాదంలో మొత్తం 12 మంది ప్రాణాలతో బైటపడ్డారని, వారి పరిస్థితి విషమంగా ఉన్నదని క్లార్క్ స్థావరం ప్రతినిధి ఒకరు తెల్పారు.

(బతికి ఉన్నవారు 8 మంది ప్రయాణికులు నలుగురు సిబ్బంది సభ్యులు, అని నేలమీద ఉన్న అనేకమంది పౌరులు మరణించారు. గాయపడ్డారని వామింగ్టన్‌లో అధ్యక్షభవనం తర్వాత ప్రకటించింది.)

విమానం హవాయినుండి వస్తున్నదని' విమానం విమానాశ్రయానికి వస్తున్నప్పుడు కూడా విమానచోదకుడు రేడియో ద్వారా మాట్లాడుతున్నారని, ఆయన ఎటువంటి ప్రమాదాన్ని శంకించలేదని ప్రతినిధి చెప్పారు. విమానాశ్రయం ఇంకో అరమైలు ఉన్నదనగా విమానం కూలిపోయింది.

ప్రారంభంలో అమెరికా విమానబలం అమెరికన్ సి. 135 జెట్ రవాణా విమానం భిలిప్పీన్స్‌లో కూలిపోయినట్టు వార్త వచ్చిందని ప్రకటించింది. ఈ విమానం కాలిఫోర్నియాలోని ట్రావిస్ స్థావరం తాలూకు విమాన దళానికి చెందినది.

రాష్ట్రపతితో అబ్దుల్లాగోష్ఠి

న్యూఢిల్లీ, మే 12 : షేక్ అబ్దుల్లా నేడు రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్‌ను కలుసుకుని ఆయనతో 40 నిమిషాలసేపు మాట్లాడారు.

ప్రాజెక్టర్ల ఫ్యాక్టరీ

రష్యా సహకారం

న్యూఢిల్లీ, మే 11: రష్యా సహకారంతో సినిమా ప్రొజెక్టర్లను దేశంలో తయారు చేయించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఒక ముఖ్యమైన కంపెనీ అప్పుడే వప్పుదం చేసుకున్నది. పంజాబ్‌లో ఈ ఫ్యాక్టరీ నెలకొల్పబడగలదు. మామూలు ప్రొజెక్టరుతరు సైజులో 25 కి. గ్రా. బరువుగల ప్రొజెక్టర్లు నవీ ఆన్నీ నిర్మాణమవుతాయి.

ఈ కంపెనీ ప్రతినిధి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈ సహకారాన్ని అమోదించిందని తెలిపారు. మొదట్లో ఈ ప్రొజెక్టర్ల భాగాలలో 30 శాతం వ్యవహారిక సామగ్రి పుటుందన్నారు. అవి క్రమంగా పెంచబడగలవని చెప్పారు. ఈ ప్రొజెక్టర్లు ఇటీవలే ఒక ప్రదర్శనలో అందరికీ చూపబడినవి.

జెక్-భారత ఆర్థిక ఒప్పందం

ప్రేగ్, మే 11 : భారత-జెకోస్లోవేకియాలమధ్య నేడు ఆర్థిక సహకారప్రణాళిక జరిగింది. దీని ననుసరించి భారత్ ఇనుప ఖనిజం, మాంగనీసు ఖనిజం, అభ్రకం, రస్యాతోళ్ళు, ఎగుమతిచేస్తూంది. ఇందుకు బదులుగా పూర్తియంత్రాలను, పారిశ్రామిక సామగ్రిని, దిగుమతిచేసుకుంటుంది.



GT. (P) 632 TL Greens' Advtg.



తూర్పు మరియు పశ్చిమ గోదావరి, కృష్ణా & గుంటూరుజిల్లాలకు చీఫ్ స్టాకిస్టులు :
మెసర్స్. స్టాండర్డు ఎలెక్ట్రిక్ కో, పార్కురోడ్డు, విజయవాడ.
—CHARI

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అణుశక్తి కర్మాగారస్థాపన

రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక కృషి

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మే 12 : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇప్పుడున్న అణుశక్తి పరిశోధక శాలను విస్తరింపజేయడంద్వారా ఇక్కడొక అణుశక్తి కర్మాగారాన్ని స్థాపింపజేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చర్యలు తీసుకుంటున్నది.

దీనికోసం ఇదివరకే ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కొంతసొమ్మును మంజూరుచేయడం జరిగింది. విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు దీని విషయమై శ్రద్ధచూపుతూ ఇందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో అణుశక్తి కర్మాగార స్థాపనకు తగిన అవకాశాలు వాల్తేరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వున్నాయి. ఈ సందర్భంలోనే ఈ విషయంలో శ్రద్ధ చూపడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు, అది ఈ నెల 23 న వాల్తేరులో సమావేశం అవుతూవుంది. దీనిని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు స్వయంగా సమావేశ పరుస్తున్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు మాత్రమేకాక ప్రభుత్వ కార్యదర్శులు శ్రీయుతులు ఎల్. ఎస్. గుప్త, కృష్ణస్వామి, సి. పరమేశ్వరం ప్రభృతులు కూడా ఈసమావేశానికి హాజరు అవుతున్నారు.

* వర్గ ప్రకటనలు *

ఏజెంట్లు కావలెను

రు. 20/-కమీషనుమీద 'మారిసన్' వాచీలకు ఆర్డర్లు తీసికొని రాగల ఏజంట్లు & అమ్మకపుదారులు కావలెను. పెట్టుబడి లేదు. బాధ్యతలేదు. ఉచిత కాటలాగునకు వ్రాయండి. Morison Watch Co., 232, Dr. Dadabhoy Naoroji Road, Fort, Bombay-1.

వ్యాపారము

ప్రఖ్యాత [illegible] మార్కులు, పేటెంటు, డిజైనులు, కాపీ రైట్లు - వివరములు ఉచితము. ఇంగ్లీషులో వ్రాయవలయును. L. R. SWAMI, Madras-18. ఫోన్ : 72629.

విద్యా విషయము

మా మాడరన్ స్టాండర్డు ఇంగ్లీషు గైడు ద్వారా హైయ్యర్ సెకండరీ తరగతులవరకు స్వానుకావచ్చును. రివైజ్డు ఎడిషన్. పేజీలు 448. ధర రు. 6/- పోస్టేజి 1-50 అదనము. Mahalakshmi Book Depot, (M-750) P. B. 1595, Delhi.

కావలెను

స్కేడ్ గరల్ హయ్యర్ సెకండరీ స్కూలు, రాజమండ్రి

తెలుగు (టైప్డు పోస్టు (గ్రాడ్యుయేటు స్త్రీలుగాని, లేక లెక్కలు, ఫిజికల్ సైన్సెస్, నేచురల్ సైన్సెస్, ఇంగ్లీషు, తెలుగు, హిందీలో షార్టుహ్యాండ్ పీకేటు డిప్లొమా గల టైప్డు (గ్రాడ్యుయేటు, స్త్రీలు, (ట్రయింగు, సూయింగు, (గేడు II తెలుగు పండిట్ పూర్తి అర్హతలు గల ఉపాధ్యాయినులు, కమర్షియల్ ఇన్‌స్ట్రక్టరెస్, సెక్రెటేరియల్ అసిస్టెంటు బి. కాం; బి. ఇడి; మరియు (కొయ్యవనికై) (ప్లేట్ వర్కునకు ఇన్‌స్ట్రక్టరెస్ కావలెను.

మార్కులెక్కువ గల జీతము, డి. ఎ. మరియు ఏ ఎ యివ్వబడును. హెడ్‌మిస్ట్రెస్ & కరస్పాండెంటు వారికి వ్రాయండి. దరఖాస్తు కాపీ ఇన్‌స్పెక్ట్రెస్ ఆఫ్ గరల్స్ స్కూల్సు, రాజమండ్రి వారికి కూడా పంపండి.

హెడ్‌మిస్ట్రెస్ & కరస్పాండెంటు,

దక్షిణ రైల్వే

గుంతకల్లు డివిజను

19-4-64 ఆంధ్రపత్రికలోని 3 వ పేజీలో ప్రచురించిన రెండు నోటీసు నెం. 91 కి సవరణ విషయమై

పై రెండు నోటీసుకు సంబంధించిన రెండు ఫారము వగైరాలను జారీచేయబడు చివరితేదీలను క్రింది విధముగ పొడిగించడమైనది.

1 డివిజనలు సీనియర్సు, దక్షిణరైల్వే, గుంతకల్లువారికి రెండురుఫారంసామ్ము చెల్లించు చివరితేది & కాలము	18-5-64 మ॥11గం॥కు
2 డివిజనలు సూపరింటెండెంటు (వర్క్సు బ్రాంచి) దక్షిణరైల్వే, గుంతకల్లువారి చేత రెండురుఫారంజారీచేయు చివరితేది & కాలము	18-5-64 మ॥12గం॥కు
3. డివిజనలు చేమాన్సర్సు, ద. రైల్వే, గుంతకల్లువారికి ఎర్నెస్టు సొమ్ము చెల్లించు చివరితేది & కాలము	18-5-64 సా॥4గం॥లకు
రెండర్లు అందుకొనబడు చివరి తేది	19-5-64 సా॥4గం॥లకు
రెండర్లు తెరువబడు తేది	19-5-64 సా॥ 4-05

డివిజనలునూపరింటెండెంటు, గుంతకల్లు

ఆంధ్రా యూనివర్సిటీ - నోటిఫికేషన్

ఎస్.ఎస్.ఎల్.సి. పాఠ్య పుస్తకములు

ఆంధ్రా, వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంతములకు 1965 సంవత్సరపు ఎస్.ఎస్.ఎల్.సి. మరియు మెట్రిక్యులేషన్ పరీక్షలకు ఆంధ్రా యూనివర్సిటీ వారిచే ప్రచురింపబడిన ఇంగ్లీషు, ఉర్దూ పాఠ్య పుస్తకములు 1-6-1964 తేదినుంచి అమ్మకమునకు సిద్ధముగా నుండును. కొనుగోలు చేయదలచినవారు వివరములు, ఆర్డరు ఫారములకై స్పెషల్ ఆఫీసరు, యూనివర్సిటీ ప్రెస్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు, వారికి స్టాంపులు గల కవరుతోపాటు దరఖాస్తు చేసి పొందవచ్చును.

అయిదు లేక అంతకు ఎక్కువ కాపీలకుగల ఆర్డర్లకు స్పెషల్ ఆఫీసరు, యూనివర్సిటీ ప్రెస్, వాల్తేరు, వారిచే ఫ్రెయిట్, పోస్టేజి ఖర్చులు భరించబడును. అయిదు కాపీలకంటె తక్కువ అయిన ఆర్డర్లకు పుస్తకముల ఖరీదును, పోస్టేజి ఖర్చులను క్రింది విధముగా చెల్లించినమీదట పంపబడును.

కాపీల సంఖ్య	ఇంగ్లీషు వెల రు. న॥పై	ఇంగ్లీషు పోస్టేజి రు. న॥పై	ఉర్దూ పార్ట్ I వెల రు. న॥పై	ఉర్దూ పార్ట్ I పోస్టేజి రు. న॥పై	ఉర్దూ పార్ట్స్ I&II వెల రు. న॥పై	ఉర్దూ పార్ట్స్ I&II పోస్టేజి రు. న॥పై
1 కాపీ	2-25	0-78	1-75	0-69	2-25	0-80
2 కాపీలు	4-50	1-02	3-50	0-78	4-50	1-00
3 కాపీలు	6-75	1-26	5-25	0-87	6-75	1-25
4 కాపీలు	9-00	1-50	7-00	0-96	9-00	1-40

ఇతర పరీక్షలకు పాఠ్య పుస్తకములు

ఈ దిగువ తెలిపిన పాఠ్యపుస్తకములు 1-6-64 తేదినుండి అమ్మకమునకు సిద్ధముగా నుండును. పెలెక్సనుల అమ్మకపు వెలలు యీ క్రింది విధముగా నుండును :

(1) ప్రీ-యూనివర్సిటీ పరీక్ష, 1965:

(i) ఇంగ్లీషు వచనము & పద్యము పెలెక్సనులు : రు. 3-30
(ii) తెలుగు వచనము మరియు పద్యము పెలెక్సనులు: రు. 2-25
(iii) తెలుగు డాన్‌డిక్టేట్సు టెక్స్టులు - రాజకీయ్ : రు. 2-25
} పోస్టేజి, పాకింగ్, ఫార్వర్డింగ్ చార్జీలతో సహా

(2) (i) బి.ఏ., & బి.ఎస్‌సి. 1965 (ఎన్ ఆర్.):
తెలుగు డాన్‌డిక్టేట్సు టెక్స్టులు - గఘునాథ విలాసము రు. 2/-

(ii) బి ఏ., బి.ఎస్‌సి. 1966 (ఎన్.ఆర్.):
తెలుగు డాన్‌డిక్టేట్సు టెక్స్టులు - భువన విజయము రు. 2/-
} పోస్టేజి, పాకింగు, ఫార్వర్డింగ్ చార్జీలు వేర్వేరు.

పాకేటు (పిన్నీపట్టు) బుక్ పెల్లర్సు మరియు కో-ఆపరేటివ్ స్టోర్సువారు ఆర్డరు పాసులు, డబ్బులతోపాటు వ్రాయంత చిరునామా గల స్టాంపులు అంటించిన కవరును పంపినచో మీకు యూనివర్సిటీ ప్రెస్, వాల్తేరు వారికి పంపబడును.

తేదీ 7-5-64

(సం) ఎం. వి. రాజగోపాల్, విజ్ఞప్తిదారు.

గోదావరిపై రోడ్డు వంతెన

టి. టి. కె. వైఖరిపై విమర్శ

హైదరాబాద్, మే 11 : గోదావరి వంతెన నిర్మాణముపై కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వైఖరి 'ప్రజా ద్రోహకరం' అయినదని రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ ఎన్. టి. పి. వి. కూర్మాచార్యులు నేడు విమర్శించారు.

ఈ సందర్భమున ఒక ప్రకటనలో శ్రీ కూర్మాచార్యులు ఇంకా ఇలా అన్నారు. "ఇటీవల గోదావరిపై రైలువంతెనతోపాటు రోడ్డు వంతెనను కూడా నిర్మించుటకు ఆంధ్రప్రభుత్వము తన వాటాగా కోటి రూపాయలు కేంద్రము నూచించినమేరకు ఇచ్చుటకు వప్పుకున్నది.

"రైల్వేశాఖ కోరిన అంత సొమ్మును బేరం లేకుండానే ఆంధ్ర ఇచ్చున్నది. అయినా తమ చేతులలో పెత్తనము వున్నందున ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కె. అడ్డు తగలడము ఆంధ్రప్రజలు భరించరాని విషయం.

గోదావరిపై ఏ వంతెన అయినా జాతీయ ప్రయోజనము కలదిగాని ఒక్క ఆంధ్రకే ఉపయోగకరముగాదు. కేంద్రము తనకు తామగా ముందుకు రావలసిన ఈ విషయంలో, ఆంధ్ర కోటిరూపాయలు ఇస్తామనడము మరీ విశేషముకాగా, కేంద్ర ఆర్థికమంత్రి అభినందించుటకు మారుగా అడ్డు తగలడము శోచనీయము.

ఈ సందర్భములో ఆంధ్రప్రజలు బహిరంగ సభలద్వారా, టెలిగ్రాములద్వారాను పండిట్ నెహ్రూకు తమ అభిప్రాయాన్ని తెలిపి ఆంధ్రప్రభుత్వానికి బలము చేకూర్చవలసి వున్నది. మనరాష్ట్రపు లోక్‌సభ సభ్యులు అందరు ఈ విషయమై ఏకోన్ముఖమైన కృషి జరువగలరని విశ్వసిస్తున్నాను.

స్వామి కరపాత్రజీ అభినందన

వారణాసి, మే 10: శరణార్థుల సమస్యను సమర్థంగా వ్యవహరించినందుకు రామరాజ్య పరిషత్ వ్యవస్థాపకులు స్వామి కరపాత్రజీ, కేంద్ర పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలను అభినందించారు.

శరణార్థులకు ఆహారము, నివాస వసతి, వైద్య సదుపాయములు పట్ల ఆయన సంతృప్తి ప్రకటించారు.

కావలెను

నెం 1-కి జీతము 120 నుండి ప్రారంభము కాగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లకొర్సులకై ట్రైనింగు పొందు నిమిత్తము, H.S.C., S.S.L.C., Matric appeared/Pass (or) Fail విద్యార్థిని, విద్యార్థులు కావలెను. అప్లికేషన్ ఫారములకు పూర్తి వివరములకు 50 న.పై॥ M. O. పంపకోరడమైనది.

Principal, U. T. T. College, Arundelpet, 2nd line, GUNTUR-2.

మద్రాసు - క్రౌను టాకీసులో
ప్రదర్శింపబడుచున్నది
ఆంధ్ర దేశపు గొప్ప నటీమణి శ్రీమతి
కన్నాంబ జ్ఞాపక చిహ్నముగా
కన్నాంబ కన్నకిగా నటించిన
కన్నకి
రోజూ 3 ఆటలు



మద్రాసులో జరిగిన భారత్-న్యూజిలెండ్ కుస్తీ పెన్నుపోటీలో బాంటమ్‌వెయిట్ తరగతి మల్లులకు జరిగిన "బౌట్"లో మాల్యా, బగుండాను ఇరకాటాన పెట్టినప్పటి చిత్రం, తదుపరి మాల్యా ప్రత్యర్థిని చిత్తుచేశాడు.

'చార్లెస్ లాటన్ కోవకు చెందిన మహానటుడు'

శ్రీ ఎస్. వి. రంగారావుకు డా॥ రాజమన్నారు జోహార్లు : మద్రాసులో అభినందనసభ

మద్రాసు, మే 12 : మనదేశంలో ఉన్న అత్యుత్తమ "కేరెక్టర్ యాక్టర్ల"లో శ్రీ ఎస్. వి. రంగారావు ఒకరని, ఆయన ప్రపంచవ్యాప్తిగాంచిన చార్లెస్ లాటన్‌వంటి మహానటులకోవకు చెందినవారని మద్రాసు హైకోర్టు మాజీప్రధాన న్యాయమూర్తి డా॥ పి. వి. రాజమన్నారు నిన్నరాత్రి ఉద్ఘాటించారు.

జకార్తాలో జరిగిన ఆఫ్రోఏషియా రాజ్యాల చలనచిత్రోత్సవంలో అత్యుత్తమ నటుడుగా ప్రథమబహుమతి పొందిన శ్రీ ఎస్. వి. రంగారావును, అత్యుత్తమ ఆర్ట్ డైరెక్టరుగా ప్రథమబహుమతి పొందిన శ్రీ టి. వి. ఎస్ శర్మను అభినందించే నిమిత్తం దక్షిణ భారత ఫిలిం వాణిజ్యసంఘంవారు నిన్నరాత్రి తమ కార్యాలయ భవనంలో ఏర్పాటుచేసిన అభినందన సభకు అధ్యక్షతవహిస్తూ డా॥ రాజమన్నారు ఈ అభిప్రాయం వ్యక్తంచేశారు. రాజ్యం పిక్చర్సువారు నిర్మించిన "నర్తనశాల" చిత్రంలో కీచకునిపాత్రధరించి శ్రీ రంగారావు, ఆర్ట్ డైరెక్షన్ నిర్వహించి శ్రీ శర్మ ఈ బహుమతులు పొందారు.

సభకు పూర్వం విందు జరిగింది. పలువురు చలనచిత్ర ప్రముఖులు, కళాకారులు పాల్గొనడయ్యారు. ఫిలింవాణిజ్యసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాస్ స్వాగతంచెప్పారు. రాజ్యం పిక్చర్సునిర్మాతలు శ్రీ శ్రీధర్, శ్రీమతి లక్ష్మీరాజ్యం, నర్తనశాలచిత్రంలో వివిధ పాత్రలు నిర్వహించిన శ్రీయుతులు పద్మ. వి. రంగారావు, రేలంగి వెంకట్రామయ్య, ధూళిపాళ, మిక్కిలినేని, శోభన్‌బాబు, శ్రీమయిలు సంధ్య, విజయలక్ష్మి, ఆర్ట్ డైరెక్షన్ నిర్వహించిన శ్రీ టి. వి. ఎస్. శర్మ, తదితరకళాకారులు, సాంకేతిక నిపుణులు, విజయ, వాహిని అధినేత శ్రీ బి. నాగిరెడ్డి వేదిక నలంకరించారు. ఫిలింవాణిజ్యసంఘం తరపున శ్రీ శ్రీనివాస్ వీరందరికీ పూలహారాలువేసి, అభినందనలు తెల్పారు. ప్రఖ్యాత తమిళచిత్ర నటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్‌కూడా శ్రీ రంగారావుకు, నర్తనశాలలో పనిచేసిన ఇతరకళాకారులకు పూలహారాలువేశారు. శ్రీ శివాజీగణేశన్ తరపున ఆయన సోదరుడుకూడా శ్రీ రంగారావుకు పూలహారంవేశారు.

డా॥ రాజమన్నార్ తమ ప్రసంగం కొనసాగిస్తూ శ్రీ ఎస్. వి. రంగారావు తమకు ఆప్తమిత్రుడనీ, జకార్తా చలనచిత్రోత్సవంలో ఆయన ఈ బహుమతి సంపాదించి మనదేశానికి ప్రత్యేకించి దక్షిణదేశానికి పేరుప్రతిష్టలు తెచ్చినందుకు ఆయనను అభినందిస్తున్నామనీ అన్నారు. శ్రీ రంగారావు తెలుగు, తమిళ చిత్రాలలోనూ, ఇప్పుడిప్పుడే హిందీ చిత్రాలలోనూ మాత్రమే నటిస్తున్నందువల్ల ఆయన శక్తిసామర్థ్యాలు విదేశీయులకు ఇంకా తెలియలేదనీ, మున్ముందు ఇంగ్లీషు చిత్రాలలోకూడా నటించి అంతర్జాతీయకీర్తి పొందగలరని ఆశిస్తున్నామనీ తెల్పారు.

శ్రీ రంగారావు తమకుజరిగిన గౌరవానికి కృతజ్ఞత వెల్లడిస్తూ, జకార్తాలో అధ్యక్షుడు శ్రీ సుకర్నో తమకు ఉత్తమనటుని బహుమతి అందజేసినప్పుడు కూడా ఈ నాడు కలిగినంత ఆనందం కలుగలేదనీ, ఆ నాడు జకార్తాలో జరిగిన గౌరవం శ్రీ టి. వి. ఎస్. శర్మకు జరిగిన గౌరవంగా భావిస్తున్నామనీ తెల్పారు. శ్రీ సుకర్నో తమకు బహుమతి ప్రదానంచేస్తూ, ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్‌గా ఎన్నికైన శ్రీ శర్మనుగూర్చి అడిగారనీ, ఆయన అక్కడకు రాలేదని చెప్పినమీదట శ్రీ శర్మకు తమ అభినందనలు తెల్పవలసిందిగా శ్రీ సుకర్నో తెల్పారనీ, శ్రీ శర్మకు ఈ విషయం చెప్పినప్పుడు తాము ఆనందాశ్రువులు రాల్చామని అన్నారు.

చలనచిత్ర పరిశ్రమలో "ఎక్స్‌ట్రా"గా ప్రవేశించిన తాము ఈ నాడు ఇంతవృద్ధిలోకి రావడానికి ఎలువురు దర్శకులు, నిర్మాతలు ఇచ్చిన సహకారమే కారణమనీ, ఈ సందర్భంలో ముఖ్యంగా శ్రీయుతులు బి. ఎ. సుబ్బారావు, నాగిరెడ్డిగార్లు సహాయ, సహకారాలను పేర్కొనక తప్పదనీ శ్రీ రంగారావు అన్నారు. పరిశ్రమలో తగుస్థానం కల్పించుటలో లేక నిరుత్సాహంతో స్వగ్రామానికి చిరిగిపోవాలనుకుంటున్న రోజులలో బి. ఎ. సుబ్బారావు నేను చిత్రంలో అవకాశమిచ్చి ప్రోత్సహించారనీ, శ్రీ నాగిరెడ్డి ఆ సంస్థ వృద్ధికి కారణభూతులనీ వివరించారు. తమ పురోభివృద్ధికి కారణులైనవారందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెల్పుతున్నామని చెబుతూ, మున్ముందుకూడా శాయ శక్తులా కృషిచేసి, ప్రపంచ చలనచిత్ర రంగంలో భారతదేశం కీర్తి ప్రతిష్ఠలను ఇనుమడింపజేసేందుకు ప్రయత్నింపగలమనీ అన్నారు.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగిస్తూ, శ్రీ రంగారావు మహానటుడనీ, ఆయనప్రతిభ బహుముఖమైనదనీ ప్రశంసించారు.

భారతీయ చలనచిత్ర నిర్మాతలు అంతర్జాతీయ మార్కెట్‌కు చలనచిత్రాలు నిర్మించినానాడు శ్రీ రంగారావు నటనా కౌశలాన్ని ప్రపంచప్రజలందరూ తెలుసుకోగలుగుతారనీ, ఆ శుభసమయం త్వరలోనే రాగలదని తాము ఆశిస్తున్నామని చెప్పారు.

మద్రాసులో చలనచిత్ర పరిశ్రమచేట్లు తన్నుకుని నిలిచిందని చెబుతూ ఇక్కడ తెలుగు తమిళ విభేదాలు తీసుకురావటం సముచితం కాదని, శ్రీ నాగిరెడ్డి అన్నారు. జకార్తా చలనచిత్రోత్సవంనుంచి తిరిగివచ్చిన శ్రీరంగారావుకు మద్రాసు విమానాశ్రయంలో స్వాగతంచెప్పడానికివచ్చినవారిలో నూటికి 90 మంది తమిళులేనీ, ఇక్కడ తెలుగువారు, తమిళులు సోదరభావంలో మెలుగుతున్నారనీ వివరించారు. ఈనాడు చలనచిత్ర పరిశ్రమ కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నమాట వాస్తవమేననీ, అయితే వాటిని అధిగమించగల శక్తి దానికి ఉన్నదని తాము విశ్వసిస్తున్నామనీ చెప్పారు.

మననటీనటులు దేశంలో ఏ ఇతరప్రాంతాల వారికీ తీసిపోరనీ, వారు తమ పాత్రలను అర్థం చేసుకునేందుకు ఇతోధికమైన పరిశ్రమచేసే, తమకు, పరిశ్రమకు దేశానికికూడా పేరుప్రతిష్ఠలు సమకూర్చి పెడుతుందనీ శ్రీ నాగిరెడ్డి తెల్పారు.

రాజ్యం పిక్చర్సు నిర్మాతల సామర్థ్యాన్ని కూడా ఆయన ప్రశంసించారు.

జాతీయ గీతగానంతో కార్యక్రమం సమాప్తమైంది.

గుత్తస్వామ్యం; ఆర్థిక కేంద్రీకరణ

ప్రజాభిప్రాయాలకోసం కమీషన్ వినతి

న్యూఢిల్లీ, మే 11: గుత్తస్వామ్యం ఆర్థిక శక్తి కేంద్రీకరణ సమస్యలను విచారించడానికి కేంద్రప్రభుత్వంచే నియమింపబడిన కమీషన్ విచారణాంశాలపై జూలై 15 లోగా ప్రజలు తమతమ అభిప్రాయాలు తెలపాలని కోరింది.

వ్యక్తులచేతుల్లో ఆర్థికశక్తి ఎంతవరకు కేంద్రీకృతమై ఉన్నదీ, ఆకేంద్రీకరణ ప్రభావం ఎలా ఉన్నదీ, భారత ఆర్థికవ్యవస్థలోని వ్యవసాయేతర రంగాలలో గుత్తస్వామ్యం, దానివల్ల ఉత్పన్నమవుతున్న ప్రతిబంధకాలు వీటిగురించి ఈ కమీషన్ విచారిస్తుంది. ఆర్థిక శక్తి కేంద్రీకరణకు, గుత్త స్వామ్యం ప్రబలడానికి గల కారణాలను ఈ కమీషన్ పరిశీలిస్తుంది. వీటివల్ల సమష్టి ప్రజాశ్రేయస్సుకుఆర్థికంగా, సాంఘికంగా కలిగేహానికరమైన పరిణామాలగురించి కూడా ఈ కమీషన్ అంచనా చేస్తుంది. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు శాసన రీత్యాను, తదితర విధాలుగాను తీసుకొనవలసిన చర్యలను సిఫార్సు చేస్తుంది"

కమీషన్ విచారణాంశాల స్వభావాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యక్తులు, సంస్థలు, ఇందులో ఆసక్తి ఉన్న యావన్మందీ, తమతమ సహకారాన్నిస్తే కమీషన్ సంతోషిస్తుంది. దాగా తమ తమ అభిప్రాయాలు తెలుపవలసిందిగా ఈ కమీషన్‌కోరుతుంది" అని ఛైర్మన్ జారీ చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

అలబామాలో వేసవిలో పెద్ద ప్రదర్శనలు

వాషింగ్టన్, మే 11: అలబామాలో జాతి విచక్షణను అంతమొందించడానికి ఈ వేసవిలో బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరుగ గలవని రెవరెండ్ మార్టిన్‌లూథర్‌కింగ్ (జూనియర్) ఒక టెలివిజన్ గోష్ఠిలో వెల్లడించారు.

డెమొక్రాటిక్, రిపబ్లిక్ పాలన రాజకీయ సమావేశాలు జరిగేటట్లయితే పౌర హక్కులకై ప్రభ్రమండమైనవి జరగాలేగింపులు జరపాలని కూడా తాము ఉద్దేశిస్తున్నట్లు శ్రీ కింగ్ వెల్లడించారు.

తెనాలిటీము విజయం

రాష్ట్ర బ్రిడ్జిపోటీల ఫలితాలు

బందరు, మే 8 : ఆంధ్రప్రదేశ్ బ్రిడ్జి అసోషియేషన్ పోటీలు స్థానిక అసోషియేషన్ ఆధ్వర్యంలో మే 3 నుండి జరిగి 6 పాయింత్రం పూర్తయినాయి. అన్ని పోటీలలో తెనాలి టీమువారు విజయం సాధించి ట్రాఫీ లన్నీ గెలుచుకున్నారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎస్.ఆర్.శివారామప్రసాద్ డూప్లికేట్ నాకవుట్ ఆట ఆఖరిభాగం శ్రద్ధగా చూచారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు స్థానిక సంఘాధ్యక్షులు శ్రీ తురగా వెంకటరావు (ప్రభుత్వ ప్లీడరు) అధ్యక్షత వహించారు. అతిథులకు స్వాగతం చెప్పారు. రాష్ట్ర సంఘం తరపున డా. పాలంశివరావు (గుంటూరు) యితర ప్రాంతాలనుండి వచ్చిన క్రీడాకారులకు యిచ్చిన ఆతిథ్యానికి కృతజ్ఞత తెలిపారు. బందరు సంఘ కార్యదర్శి శ్రీ చలమశెట్టి లక్ష్మీనర్సయ్య నివేదిక సమర్పించారు.

మంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రసంగంలో "ఈ ఆట అసక్తిజనకంగా ఉన్న దన్నారు.

డూప్లికేట్‌నాకవుట్‌లో 10 ఈవెంట్సు, డూప్లికేట్ ప్రోగ్రెసివ్‌లో 8 ఈవెంట్సు, ఫైర్సు ప్రోగ్రెసివ్‌లో 22 పాంశాలుమాస్టరు ఫైర్సు 20 పాంశాలు, నిర్వహించబడ్డాయి. బందరు, విజయవాడ, తెనాలి, గుంటూరు, నంద్యాల, బిక్కవోలు ప్రాంతాలనుంచి అనేకమంది వచ్చి పోటీల్లో పాల్గొన్నారు.

ట్రాఫీలు 4, విన్నర్సు, రన్నర్సు అందరకూ వ్యక్తిగతంగా కప్పులు యిచ్చారు. మంత్రి శ్రీ శివరామప్రసాద్ బహుమతులందజేశారు.

శ్రీ శీలంశెట్టి శ్రీధరం వందనసమర్పణ చేశారు.

ఆటల— విజేతల వివరాలు : డూప్లికేట్ నాకవుట్ :—(ప్ర) తెనాలి. ఎ. (ద్వి) తెనాలి.బి.

తెనాలి ఏ లో శ్రీయుతులు నన్నపనేని వెంకటరావు, పి.ఎస్.శాస్త్రి, ఎ.బలరామ్, కె.పీరయ్య, కె. ఎస్. ప్రసాద్, బి. బి. రమణరావు, 'బి' టీములో ఎస్.తిరుమలరావు, టి.ఎస్.రావు, ఎం.ఎస్.నారాయణ, కె.ఆంజనేయులు, కె.వీరరాఘవయ్య, కె.వెంకట్రావు ఉన్నారు.

డూప్లికేట్ ప్రోగ్రెసివ్:—(ప్ర) జి.వెంకటేశ్వరరావు, సి.దశరథరామయ్య,సి.హెచ్.కోటేశ్వరరావు, పి.పి.శాస్త్రి, (ద్వి) సి. సాంబశివరావు, కె.అప్పారావు, సి.దాలప్పిస్లారావు, కె.ఎస్. మూర్తి.

ఫైర్సు ప్రోగ్రెసివ్ వార్డ్ సౌత్ :—(ప్ర) సి.సాంబశివరావు, కె.అప్పారావు, (ద్వి) ఎస్.వెంకటరావు, జి.బసవప్పన్నారావు, తృతీయ స్థానం శ్రీ సి.శ్రీనివాసరావు, పి.రామారావు, ఈస్టు— వెస్టు :— (ప్ర) కె.ఎస్.శాస్త్రి, డా.కె.వీరయ్య, (ద్వి)జి.వెంకటేశ్వరరావు, (సి) సి.హెచ్.కోటేశ్వరరావు. (తృతీయ స్థానం కె.ఫణిభూషణరావు, మహమ్మద్ హెచ్. షద్దర్,

మాస్టరు ఫైర్సు :—(ప్ర) ఎస్.టి.రావు, కె.ఆంజనేయులు, (ద్వి) టి.సుబ్బారావు,ఎం.ఎస్. నారాయణ, (తృ) వి. కామేశ్వరరావు, పి.తిరుపతిరావులు. (స్వ. వి.)

మొరాకో రాజుతో భారత బృందం

రాబట్, మే 12 : నిన్న శ్రీ సాదిక్ అలీ నాయకత్వంలోని భారత సుహృద్భావనబృందం పాలస్‌రాజును కలుసుకున్నది. ఈ బృందం మొరాకోలో అయిదురోజులు ఉన్నది. ఈ వ్యవధిలోవారు మొరాకో ప్రభుత్వప్రతినిధులు రాజకీయనాయకులను కలుసుకున్నారు.

నిన్నమధ్యాహ్నం లాగోస్‌కు బయలుదేరబోయేముందు వారు ఐసీ క్లబ్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ అల్జాల్ అల్ ఫాసీతో సమావేశమైనారు.

సాంఖ్యాయనశర్మ శతజయంతి

హైదరాబాద్, మే 11 : స్వాతిపురంలో వేదాన్ని స్వర్గీయ ఆరంబ వెంకట సాంఖ్యాయనశర్మ శతజయంతి ఉత్సవాన్నివచ్చే ఆగస్టు 25 వ తేదీన జరపడానికి కొందరు మిత్రులు జరుపుతున్న ప్రయత్నాలపట్ల శ్రీ తెన్నేటి విశ్వనాథం హర్షం వ్యక్తం చేస్తూ నాటక, సాహిత్య, లలితకళారంగాలలో ఆయన నిర్వహించిన విశిష్టకృషిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర సాహిత్య అకాడమీ, నాటకకళా పరిషత్తులకూడా వారియెత్తున ఉద్యమించి ఆరోగ్యాన్నత సహకారంతో ఆయా భాషాలన్నిటిలో వ్యక్తం చేశారు.

మదరాసు వార్తలు

డి. యం. కె. నాయకుల అప్పీలు

మద్రాస్, మే 11 : డి. యం. కె. నాయకులు శ్రీ యం. కరుణానిధి, శ్రీ యస్. వి. నటరాజన్, మరో 7 గురు తరపున నేడు హైకోర్టులో తమకు మధురజిల్లా మాజిస్ట్రేటు విధించిన శిక్షలకు వ్యతిరేకంగా క్రిమినల్‌అప్పీలు దాఖలుఅయింది. బెయిలుమీద విడుదలకోసంకూడా దరఖాస్తు పెట్టుకున్నారు.

మాధవరం పాల కాలనీలో అగ్నిప్రమాదం

మద్రాస్, మే 11 : మాధవరం పాడి కేంద్రం గడ్డివాములకు ఇవాళ మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ప్రక్కనవున్న సర్వీ. మామిడితోటకు కూడ వ్యాపించాయి. సమాచారం అందగానే సబ్‌అఫీసరు శ్రీ కె. యం. వి. మూర్తి నాయకత్వమున అగ్నిమాపకయంత్రాలు వెళ్లి మంటలను ఆర్పివేశారు.

9 డివిజన్లకు మంచినీటి టాంకులు

మద్రాసు, మే 11: మంచినీటికి చాలా ఎద్దడిగా వున్నందున నగరంలోని 10 మండలంలో అనగా పెరాంబేట, కోడంబాకం, వళ్లువర్ కోట్టం మొదలైన 92-100 డివిజన్లలో 10 టాంకులను కార్పొరేషన్ ఏర్పాటుచేస్తున్నది. ఈ టాంకులు నిన్ననే కలకత్తా నుండి యిక్కడికి చేరవేయబడినవి.

అంగళ్లు, థియేటర్ల పనివేళలు

మద్రాసు, మే 11: వాణిజ్య సంస్థలు, థియేటర్లను తెరచే, మూసివేయను క్రింది విధంగా మద్రాసు ప్రభుత్వం క్రమబద్ధం చేయదలచింది.

షాపులు-ఏరోజనకూడా ఉదయం 6 గంటలకు ముందుగా తెరువకూడదు. రాత్రి 10 గంటల లోపలే మూయాలి. వాణిజ్య సంస్థను (కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్) ఉదయం 8 గం. కు ముందు తెరువరాదు. రాత్రి 8 గంటలలోపలే మూసివేయాలి. థియేటర్లు, తదితర ప్రజా వినోదకేంద్రాలు శని ఆదివారాలలోను, సెలవుదినాలలో మరుదయం 9 గంటలకు ముందుగా తెరువరాదు. ఇతర దినాలలో 1 గంటకుముందుగా తెరువరాదు. అప్పీలోజులలో రాత్రి 1-30 గంటల లోపల మూసివేయాలి.

ఆర్డినెన్సులు విమోచనా తెల్పదలచిన వారు జూన్ 15 వ తేదీలోగా లేబర్ కమిషనర్‌కు తెల్పుకోవచ్చు:

పిఠాపురంలో అగ్నిప్రమాదం

కాకినాడ, మే 11: పిఠాపురంలో అగ్నిప్రమాదంవల్ల 40 పెంకుటిళ్లు, పూరిళ్లు నేడు దగ్ధమైనాయి, ప్రాణనష్టం సంభవించలేదు. మునిసిపల్ చెయిర్మన్, డిప్యూటి చైర్మన్లు ప్రభృతులు అగ్నిబాధితులకు బియ్యం వగైరాలు సమకూర్చేందు సహాయపడ్డారు.

క్రీడారంగం

మైసూర్‌కు నిజాంగోల్డ్ కప్: హైదరాబాద్ జట్టుపై గెలుపు

అనంతపురం, మే 11 : మైసూర్ ఎలెవెన్ నిరుపిరన్నర్స్ అప్ అయిన సెంట్రల్ పోలీస్ లైన్స్‌ను (హైదరాబాద్) 2.1 గోలులతో ఓడించి నిజాం గోల్డ్ కప్‌నుచేజిక్కించుకుంది. కొత్తగా నిర్మించబడిన సంజీవరెడ్డి స్టేడియమ్‌లో నిన్న సాయంకాలం ఈ టూర్నమెంటు ఫైనలు జరిగింది.

విరామసమయానికి మైసూర్ 1-0 గోలులో ఆధిక్యతవహించి వున్నది.

మైసూర్ ఆటగాళ్ళలో కాంబిన్‌షన్ ప్రశంసనీయం. హైదరాబాద్ టీము విరామం పూర్వం బాగా ఆడలేదు.

రెండుజట్టుల ఆటగాళ్ళ పేర్లివి:

మైసూర్: రామకృష్ణ, నాగేంద్ర, తమ్మయ్య, జయరామన్, కృష్ణమూర్తి, జోసన్, వెంకటేశ్, మోహన్, పావన్న, చంద్ర, దశరథ.

సెంట్రల్ పోలీస్లెన్స్: రసూల్, మహబూబ్‌అలీ. అమృత్‌సింగ్, కమరుద్దీన్, వాలీస్ అలీ, ఆష్రఫ్‌అలీ, షఫీక్, సాలే (సీనియర్), ఆజం (సీనియర్), సుభాని, ఫజల్‌నూర్‌ఖాన్.

అనంతపురంలో హాకీ టూర్నమెంటు

బెంగుళూరు, మే 11 : అఖిలభారత జోనల్ హాకీ టోర్నమెంటు అనంతపురంలో జూన్ 24 వ తేదీనుంచి 30 వ తేదీవరకు జరుగుతుం

ఏటేటా మార్పుకు వీలున్న ఆవృత రక్షణ ప్రణాళిక

భారత్‌కు అమెరికా సైనికసహాయం తీరు : వాషింగ్టన్‌లో రావుబృందం చర్చలు ఆరంభం

వాషింగ్టన్, మే 11 :

అమెరికన్ రక్షణసహాయాన్ని గురించి భారత-అమెరికన్ ప్రతినిధివర్గాలమధ్య నేడు చర్చలు ప్రారంభమైనాయి. ఈసహాయ కార్యక్రమంక్రింద ఉన్నతస్థాయికి చెందిన సూపర్‌సానిక్ జెట్ యుద్ధవిమానాలు రాబట్టాలని భారతదేశం ఆశిస్తున్నది.

గత పంచవత్సరం భూతలింగం బృందం జరిపిన చర్చల పద్ధతిలోనే, రావుబృందం గూడా సమాలోచనలు జరుపుతారని భావిస్తున్నారు.

భారత రక్షణ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు నాయకత్వంలో యీ బృందం యీ ఉదయం యిక్కడికి చేరుకున్నది. మరో వారంలోజరిగే యిక్కడికి వస్తున్న రక్షణమంత్రి శ్రీ చవన్, మరింత వివరంగా సంప్రదింపులు ప్రారంభించేందుకు ఆనువైన ప్రతిపదికను వీరు తయారుచేస్తున్నారు.

భారతదేశం, తనకు కావలసిన సైనిక అవసరాలను పేర్కొంటూ పెద్ద 'పట్టి'నొకదానిని యిదివరకే సమర్పించిందనీ జాన్సన్ పాలకవర్గపక్ష ఉద్యోగులు, భారత బృందం చెప్పేదానిని శ్రద్ధగా వింటారని సమితి వర్గాలవారు తెలియజేశారు.

1962 లో చైనా, భారత ఉత్తర సరిహద్దులమీద విరుచుకుపడ్డప్పుడు ఏర్పాటు చేసుకున్న అవసర కార్యక్రమంస్థానే ఒక దీర్ఘకాలిక సైనికసాయం ఒడంబడికను రూపొందించటమే ఈ చర్చల ఆశయముగా పేర్కొనబడుతున్నది.

అమెరికా, బ్రిటన్, తదితర కామన్వెల్త్ దేశాలు, అప్పట్లో లాగా సహాయ కార్యక్రమానికి తోడ్పడిఉన్నాయి.

దీర్ఘకాలిక సహాయానికి సంబంధించిన ప్రస్తుత చర్చలు, బ్రిటన్ యిచ్చే యిదే విధమైన సహాయానికి పొసగే చుకొని ఉన్నందువల్ల, శ్రీ చవన్, బ్రిటన్ ప్రభుత్వంతో చర్చల నిమిత్తం మే 30 న లండన్ వెళ్లవలసిఉంది.

భారతదేశంలో సూపర్‌సానిక్ యుద్ధవిమానాల నిర్మాణానికి అయ్యే ఖర్చులో కొంత భరించటానికి అమెరికన్ ప్రభుత్వం సుముఖంగ ఉన్నదని గతవారం ప్రచారం చేయబడిన ఒకవార్తను అమెరికన్ ఉద్యోగులు నేడు ఖండించారు.

'అలాంటి ప్రతిపాదన ఏదీ జరగలేదు.' అన్నీ పేదేశాంగశాఖ ఉద్యోగి ఒకరు చెప్పారు.

భారత్‌తో చర్చలపై వ్యాఖ్యానం లేయటానికి రక్షణశాఖ నిరాకరించింది.

అత్యవసర సైనికసాయ కార్యక్రమం క్రింద, భారతదేశానికి అమెరికా చేస్తున్న సహాయంలోటు, కొద్దిగా హెచ్చుటట్లు వచ్చిన ఒక పత్రికావ్యాఖ్యను ప్రస్తావించి యీ వార్త పదికాదనీ నిజానికి యీ రేటు కొద్దిగా తగ్గిందనీ యీ ఉద్యోగి అన్నారు.

రక్షణ ప్రణాళికవట్ల భారత వైఖరి అమెరికన్ బాధలకు మరికొంత సన్నిహితంగా ఉన్నట్లు తెలుస్తున్నది. రక్షణ ప్రణాళికను ఆర్థిక ప్రణాళిక పద్ధతిలో యోచించరాదని భారతదేశం యిప్పుడు గుర్తిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆర్థిక ప్రణాళికలో లక్ష్యాలు, వాటిని సాధించటానికి నిర్దేశించే కాలపరిమితులు ముందుగానే స్పష్టంగా నిర్ణయమవుతాయి. ఇక రక్షణప్రణాళికలో ఏటేటా మార్పును ప్రవేశపెట్టటానికి అవకాశం ఉండే "ఆవృత రక్షణ ప్రణాళిక" ను గురించి యిప్పుడు ముఖ్యంగా ఆలోచిస్తున్నారు.

ఉన్నతస్థాయి సూపర్‌సానిక్‌లు భారత్‌కు యిప్పుడు లభించవా?

న్యూయార్క్, మే 12 : ఉన్నతస్థాయికి చెందిన సూపర్ సానిక్ యుద్ధవిమానాలు భారతదేశానికి తక్షణం లభించకపోవచ్చునని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వ్రాసింది.

భారత రక్షణ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు బృందం ప్రస్తుతం వాషింగ్టన్ జరుపుతున్న చర్చలపై వ్యాఖ్యానిస్తూ విమానాల నుంచి విమానాలమీదికి రాకెట్లు ప్రయోగించటానికి వీలున్న పెద్ద జెట్ యుద్ధవిమానాలు భారతదేశానికి లభించవచ్చునని ఆ పత్రిక సూచించింది.

పాకిస్తాన్ రేడియో పత్రికల విషప్రచారం నిషేధించాలని బారిసాల్ ముస్లిం పెద్దల విజ్ఞప్తి

కలకత్తా, మే 11 : పాకిస్తాన్ రేడియో: కొన్ని పత్రికలు మతసామరస్యానికి భంగకరముగా చేస్తున్న విషప్రచారాన్ని నిషేధించాలని బారిసాల్ ముస్లిం పెద్దలు అయిదుగురు విజ్ఞప్తిచేశారు.

తూర్పు పాకిస్తాన్లో ఇటీవలి మతకల్లోలాలకు కారణాలేమిటో ఒక న్యాయమూర్తిచేత దర్యాప్తుచేయించాలని, దోషులను లేదంగా దండించాలనికూడా వారు కోరారు.

చాగ్లాకు కాశ్మీర్ ప్రజల జోహార్లు

శ్రీనగర్, మే 11: కాశ్మీర్ లోయలోని మూడు జిల్లాలలోను నిన్న జరిగిన బహిరంగ సభలో భద్రతామండలిలో కాశ్మీర్ వైఖరిని గొప్పగా వివరించినందుకు శ్రీ ఎం.సి. చాగ్లాను అభినందిస్తూ ప్రసంగాలు చెప్పబడినవి.

త్సాల్గామ్, మార్మాన్, పహల్గాంలలోను జరిగిన సభలలో వక్తలు శ్రీ చాగ్లా మొత్తం భారత ప్రజల అభిప్రాయాలను, ప్రత్యేకించి కాశ్మీరీల ఆకాంక్షలను చక్కగా వివరించారన్నారు.

కాశ్మీర్ సరిహద్దున కాల్పులు

భారత స్త్రీకి గాయాలు

జమ్మూ, మే 11 : మే 7 వ తేదీన పూంచ్‌కు హాయువ్యంగా మూడు మైళ్ళ దూరంలో పాక్ సైన్యాలు యుద్ధ విరమణ సరిహద్దు మీదుగా కాల్పులు జరిపిన ఫలితంగా ఒక భారత స్త్రీ తీవ్రంగా గాయపడింది.

కాల్పులు గంటపైగా జరిగాయని, ఆత్మరక్షణకోసం భారతసైన్యాలు ఎదురు కాల్పులు జరిపాయని నే డక్కడకు చేరినవార్త తెల్పింది.

మే 9 వ తేదీన మళ్ళా పాక్ సైన్యాలు గంటసేపు భారత ప్రాంతంలోనికి కాల్పులు జరిపాయి.

పాకిస్తాన్ యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు భారత్ సమితి పరిశీలక బృందానికి ఫిర్యాదుచేసింది.

మాస్కో రేడియో మలయాళ ప్రసారాలు

మే 1 నుంచి ప్రారంభం

మాస్కో, మే 10: ఇంతకుముందు పన్నెండు భారతీయ భాషలలో ప్రసారాలు చేస్తున్న మాస్కోరేడియో మలయాళంలో కూడా ప్రసారాలు ప్రారంభించింది.

మే 1 వ తేదీనుంచి ప్రారంభమైన మలయాళభాషలో ప్రసారాలు నిత్యం అరగంటసేపు కొనసాగుతున్నాయి. వీటిలో వార్తలు, వ్యాఖ్యలు ఉంటున్నాయి.

మాస్కోరేడియో ఇంతకుమునుపు హిందీ, ఉర్దూ, బెంగాలీ, తమిళభాషలలో ప్రసారాలు చేస్తోంది. ఇంగ్లీషులోకూడా అది భారతదేశానికి కార్యక్రమాలు ప్రసారం చేస్తోంది.

ఈ రేడియో మంత్రి, తెలుగుభాషలో కూడా త్వరలో ప్రసారాలు ప్రారంభించాలని సంకల్పించింది.



రష్యాలో అతిప్రాచీననగరమైన "సమర్‌ఖండ్" కు బంగారునగరం ఇటీవల కొండచరియల ప్రమాదం ఏర్పడింది. పెద్దపెద్ద పెళ్ళలు విరుచుకుపడినందున అవి ఒక గోడవలెఏర్పడి వాటివెనుక "జెరవషాన్" నది రూపొందుతున్నది. ఇదంతా ఒక కృత్రిమసరస్సువలె కనుపిస్తున్నది. ఇందులో నీరు నిలిచివుండడానికి కారణమయిన "కాఫర్‌డాం" ఈమధ్యనే ప్రేల్చివేయబడింది. ఇందువల్ల నీరు లోయలోకి చొచ్చుకువచ్చేప్రమాదం నివారింపబడింది.

ఆసియా ఆఫ్రికాలపై చైనాముద్రకు స్వస్తి

రష్యాప్రధాని కొత్తపథకం: అరబ్ రాజ్యాలకు మద్దతు

కైరో, మే 11 :

ఆసియా ఆఫ్రికా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టుకోడానికై చైనా చేస్తున్న ప్రయత్నంపై దెబ్బతీయడానికి సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ సంకల్పించి ఆసియా ఆఫ్రికాలలో సామ్రాజ్యవాదాన్ని, వలసతత్వాన్ని నిర్మూలించడానికి ఒక పథకం సూచించారు. సామ్యవాద రాజ్యాలు, జాతీయోద్యమశక్తులు, పెట్టుబడిదారీ రాజ్యాలలోని అభ్యుదయ శక్తులు సంఘటిత పక్షంగా (ఫ్రంట్) ఏర్పడాలని ఆయన సూచించారు. దీనికి సోవియెట్‌రష్యా నాయకత్వం వహించాలని ఆయన ఉద్దేశమై వున్నట్లు విదితమౌతున్నది.

గతరాత్రి జరిగిన ఒక బ్రహ్మాండమైన సభలో శ్రీ కృశ్చేవ్ పై ప్రతిపాదనచేశారు: నేడు సంయుక్త అరబ్ రిపబ్లిక్ పార్లమెంటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ అరేబియాలో బ్రిటన్ జరిపిన క్రూరదాడులను ఖండిస్తూ, పాలస్తీనాపై ఐక్యరాజ్య సమితి తీర్మానాలను ఇజ్రేల్ అమలు పరచాలని గట్టిగాకోరుతూ, జోర్డాన్ నదీజలాలను మళ్ళించడానికి ఇజ్రేల్ చేస్తున్న వన్నాగాలను ఖండిస్తూ అరబ్బులను రష్యా మద్దతు వుండగలదని సూచించారు. కృశ్చేవ్ మాటలమ తురుపు ముక్కలుగా పరిగణిస్తున్నారు.

సామ్రాజ్యవాదాన్ని, వలస తత్వాన్ని ఖండిస్తూ అరబ్ ప్రజోద్యమాన్ని కృశ్చేవ్ కీర్తించారు.

శ్రీ నాసర్, శ్రీ బెన్‌బెల్లా ఆసియా ఆఫ్రికా ఉద్యమంలో చైనా కంటె రష్యా పాత్రనే అభిలషిస్తారని అనుకొంటున్నారు. కృశ్చేవ్ రెండు సభలలోను వారి కృషి గురించే ప్రత్యేకంగా ప్రస్తావించారు.

ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఏడెన్, లిబియా, పైప్రస్‌లలోని విదేశ సైనిక స్థావరాలను రద్దుచేయాలనే నాసర్ ప్రతిపాదనను కృశ్చేవ్ ఒక ప్రసంగంలో బలపరిచారు.

శ్రీ కృశ్చేవ్ ఆఫ్రికాలో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా మనా అధ్యక్షుడు క్వామే ఎన్ క్రూమా సోవియెట్ ప్రధానికి పంపిన సందేశంలో ఆఫ్రాస్ ఆసకట్టు రష్యా, ఆఫ్రికాలమధ్య సహకార సత్సంబంధాలకు శాశ్వతచిహ్నంగా నిలవగలదన్నారు.

ఈ ప్రణాళిక ఉద్యోగ సదుపాయాల లక్ష్యం

90% నెరవేరగలదని అంచనా

న్యూఢిల్లీ, మే 11 : మూడవ ప్రణాళిక అంతానికి 1 కోటి 40 లక్షలమందికి ఉద్యోగవసతులు చూపాలన్న లక్ష్యంలో మమూరు 90 శాతం సాధించబడుతుందని ఉద్యోగవ్యవహారాల పరిశీలకబృందం కొత్తగా తయారుచేసిన అంచనాలు తెల్పుతున్నాయి.

దీనివల్ల 1965-66 అంతానికి నిరుద్యోగులుగా ఉండేవారి సంఖ్య రెండవ ప్రణాళిక అంతానికి నిరుద్యోగులుగా ఉన్నవారి సంఖ్య కంటే హెచ్చుగా ఉంటుంది.

నాలుగవ ప్రణాళిక కాలంలో వివిధ వృత్తులలో శిక్షణ పొందినవారి సంఖ్యను హెచ్చించేందుకు తగినట్లుగా పథకాలు తయారు అవుతున్నాయి, నిపుణతగల పరివారిని అవసరాలకు తగినంతగా తయారుచేసుకో గలిగేందుకు పారిశ్రామిక శిక్షణ సంస్థలలో అదనంగా ఒక లక్ష మందికి శిక్షణ సదుపాయాలు కల్పించాలని పరిశీలకబృందం అంచనావేసింది.

ప్రస్తుతం దేశంలో 309 పారిశ్రామిక శిక్షణసంస్థలు ఉన్నాయి. వీటిలో 1 లక్ష 3 వేల మందికి శిక్షణ సదుపాయాలు ఉన్నాయి. నాలుగవ ప్రణాళికాంతానికి ఈ శిక్షణ సంస్థల సంఖ్యలు క్రమేణా 500 లకు పెంచి, 2 లక్షల మందికిపైగా శిక్షణ వసతులు అభివృద్ధి పరచటం జరుగుతుంది.

శిక్షణ సంస్థలలో మెషీనిస్టులు, టర్నర్లు, వెల్డర్లు మొదలైనవారి వత్తులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు.

కాశ్మీర్ వివాదం: థాంట్ మధ్యవర్తిత్వంపై అమెరికా ఒత్తిడి చెయ్యదట

ఐక్యరాజ్యసమితి (న్యూయార్క్) మే 11 :

కాశ్మీర్ వివాదంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ మధ్యవర్తిత్వంపై ఇప్పుడు ఒత్తిడి చెయ్యడంలేదని, థాంట్ తన పలుకుబడిని వినియోగించాలని కూడా ప్రస్తుతం కోరడంలేదని సన్నిహిత వర్గాలద్వారా తెలియవచ్చిందని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

అమెరికా యింకా ఎటువంటి నిర్ణయాలకు రాలేదని, అనేక విషయాలను దృష్టిలో పెట్టుకొని పరిశీలించి నిర్ణయాలకు రాగలదని ఆ వర్గాలే తెలియజేసినవి. మొత్తానికి అమెరికా కాశ్మీర్ సమస్య విషయంలో తొందరపడక మందగతిలోనే పోతున్నదని తెలుస్తున్నది.

కాశ్మీర్‌పై జరిగే సమావేశంలో పాకిస్తాన్, నార్వే, మొరాక్కో ప్రతినిధులు ప్రసంగించబోతున్నారు.

గత ఫిబ్రవరిలో భద్రతామండలి సమావేశం జరిగినప్పుడు అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవెన్సన్ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్‌లు శ్రీ థాంట్ అభిప్రాయాలను తెలుసుకొని సలహాలు పొందవచ్చునని సూచించి: విషయం పాఠకులకు విదితమే.

గత గురువారంనాడు జరిగిన మండలి సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశంలో అమెరికా ప్రతినిధి శ్రీ స్టీవన్సన్ కాశ్మీర్ వివాదంలో థాంట్ ప్రమేయం ఏదో ఒకవిధంగా వుండగలదని చెప్పినట్లు తెలుస్తున్నది.

శ్రీ థాంట్ భారత్, పాకిస్తాన్, కాశ్మీర్‌ల సందర్శించి సయోధ్య సమావేశం ఏర్పాటు చెయ్యవలెనని ప్రతిపాదనకంటే పరిశీలకలో వున్నట్లు అమెరికన్ వర్గాలు నిన్నటిదాకా తెలియజేసినవి. అయితే థాంట్ అభిప్రాయ మేమిటో వెల్లడికాలేదు.

లోగడ డాక్టర్ గ్రాహమ్ కృషి ఫలించక పోవడం గమనార్హమంటున్నారు.

కాశ్మీర్ వ్యవహారంలో చొరవ తీసుకొనవని చెప్పడానికి థాంట్ అంగీకరిస్తారా? లేదా? భారత్, పాకిస్తాన్‌లు ఆయన కృషిని అభిలషిస్తున్నవా, లేదా? భద్రతామండలి సభ్యులలో అధికుల వైఖరి ఎలా వున్నది అనే విషయాలపై థాంట్ సహాయాన్ని అమెరికా కోరకపోవడం లేదా అన్నవిషయం ఆధారపడి వుంటుందని అభిజ్ఞవర్గాలు తెలియచేస్తున్నవి.

తృతీయుడు జోక్యం ప్రతిపాదనను భారత్ ప్రోత్సహించినందునను, ఉభయపక్షాలు పర్వాదాలతో అప్పీలిస్తే తప్ప వేలుపెట్టడానికి థాంట్ అంగీకరించరనే విషయం తేటపడినందువల్లను అమెరికా థాంట్ భూమికపై ప్రస్తుతం ఒత్తిడి చెయ్యరలవలేదని అభిజ్ఞ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

బీద విద్యార్థులకు పాఠ్య గ్రంథాలు

విశ్వవిద్యాలయాల ధన సహాయసంఘ పథకం

న్యూఢిల్లీ, మే 10 : పాఠ్య పుస్తకాల గ్రంథాలయాలను ఏర్పాటు చేసేందుకుగాను నిర్ణీత కళాశాలలకు ఆర్థిక సహాయంచేసే నిమిత్తం విశ్వవిద్యాలయాల ధన సహాయ సంఘం ఒక పథకం రూపొందించింది.

బీద విద్యార్థులకు దీర్ఘకాలిక ఋణాలు ఇచ్చి ప్రామాణికమైన పాఠ్య గ్రంథాలు సమకూర్చడమే దీని (ఈ పథకం) లక్ష్యం.

ఈ పథకాన్ని అనుసరించి విశ్వవిద్యాలయాల ధనసహాయసంఘం అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు నిర్వహించే కళాశాలకు రు 10 వేలు, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు నిర్వహించే కళాశాలకు రు 15 వేలు 100% ప్రతిపదికపై ఈ ప్రణాళికా కాలంలో ఇస్తుంది.

వచ్చే విద్యా సంవత్సరంనుంచి ఈ పథకాన్ని అమలు జరిపేందుకు అప్పుడే పర్యాలు ప్రారంభమైనాయి.

వివిధవస్తువులపై ఒకేచోట ఒకేప్రమాణంలో విక్రయంపన్ను

వైశ్యమహాసభ తీర్మానాలు : అధ్యక్షులుగా కాకరపర్తి భావనారాయణ ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11 : పర్యటకులు తమ ప్రతిని ఎల్లాంటి చిక్కులూ లేకుండా కొనసాగించుకొనుటకు వీలుగా వివిధ వస్తువులపైన పన్నులు చోట్ల విధించుటకు బదులు ఒకే ప్రమాణములో ఒకే చోట పన్ను విధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నేటి సమావేశములో ఆంధ్రప్రదేశ్ వైశ్య మహాసభ ఒక తీర్మానము చేశారు.

మహాసభ రజతోత్సవ సమావేశములో వచ్చే సంవత్సరానికి విజయవాడవాస్తవ్యులు శ్రీ కాకరపర్తి భావనారాయణను ఆంధ్రప్రదేశ్ వైశ్య మహాసభ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. కార్యవర్గమును, కార్యనిర్వాహకులను నియమించే అధికారమును శ్రీ శ్రేష్ఠిగారికి ఇచ్చారు.

హైదరాబాద్‌లో వైశ్య అతిథిగృహము నిర్మించాలని కూడా నిశ్చయించారు. గుష్ట్రియములోని కన్యాపరమేశ్వర దేవస్థానమునన్నీ వైశ్యులానికి చెందినవారి అజమాయిషీ క్రింద వుండాలని మహాసభవారు అభిప్రాయపడ్డారు.

ఆహారధాన్య వ్యాపారమును ప్రభుత్వము స్వీకరించే సమయములో ప్రత్యామ్నాయమేర్పాటు చేయవలసిన అవసరాన్ని ఆహారధాన్యవర్తకులు ప్రభుత్వానికి తెలియజేయాలని మహాసభ సూచించింది. ఈ సందర్భమున స్వర్ణనియంత్రణ పుత్తర్యు ఫలితముగా వృద్ధికోల్పోయిన స్వర్ణకారుల విషయంలో ప్రభుత్వ అనుసరించిన విధానమును ఉదహరించారు.

మద్రాసు ప్రభుత్వ ఉద్యోగులకు కరవుభత్యం హెచ్చింపు

మద్రాస్, మే 11 : మద్రాస్ ప్రభుత్వము తమ ఉద్యోగులకు కరవుభత్యమును హెచ్చిస్తున్నట్లు ప్రకటించింది. ఈ హెచ్చింపు మే 1 నుండి అమల్లోకివస్తుంది. మునిసిపాలిటీలు, నంచాయతీయూనియనులు, ఉపాధ్యాయులందరికి ఈ హెచ్చింపు వస్తుంది. ఈ హెచ్చింపువలన 3 లక్షలమందికి లాభించి ప్రభుత్వానికి అదనంగా 1.50 కోట్ల ఖర్చు అవుతుంది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే కరవుభత్యము ఫిబ్రవరి 1 కి పూర్వమే కేంద్ర ఉద్యోగులకు ఇచ్చే కరవుభత్యముతో సమానమైందని అర్థికకార్యదర్శి శ్రీ టి. ఎ. వర్గీస్ చెప్పారు.

కరవుభత్యం కొత్తరేట్లు ఇలా వున్నాయి.

(బొటెల్లలోని అంకె పాతరేటు:

రు 90 ల లోపు జీతమున్నవారికు రు 17 (15); రు 90 కి పైన రు 150 లోపు రు 20 (15); రు 150 కి పైన రు 210 లోపు రు 35 (30); రు 210 లకు పైన రు 300 లకు లోపు రు 40 (30); రు 300 ల నుండి 320 వరకు కరవుభత్యం వెయ్యికు 340 లకు సుధగంగేలాగా వుంటుంది. రు 321 నుండి రు380 వరకు రు 20 లు. రు 381 పైన జీతము గలవారికి రు 400 లకు సుధగల లేదా సు కరవుభత్యంగా చెల్లిస్తారు.

బోటుమునిగి 63 మంది మృతి

కరాచి, మే 11: తూర్పుపాకిస్తాన్‌లో రాజబారిపర్కిఉద్మాదిలో పడవమునిగి 63 మంది నదిపాలైనారు.

క్రితం రాత్రి తూఫాను గాలి తాకిడి వల్ల ఈ ప్రమాదం జరిగిందనీ, మొత్తం 80 మంది ప్రయాణికులలో 17 మంది ఈదుకొని ఒడ్డుపట్టారని డక్కానుంచి పాకిస్తాన్ వార్తాసంస్థ ఇవాళ తెలియజేసింది.

హైద్రాబాద్ వార్తలు

స్థానిక సంస్థలనుండి కవున్సిల్‌కు ఎన్నికలు

నామినేషనులకు మే 19 వరకు గడువు

హైదరాబాద్, మే 11: వరంగల్లు, గుంటూరు, కృష్ణా, నుపాబాద్‌నగర్, హైదరాబాద్, ఖమ్మం, మెదకు జిల్లాలో స్థానిక సంస్థలనుండి ఏర్పడిన 12 స్థానాల ఖాళీలను భర్తీచేయుటకు నామినేషనుల స్వీకరణకు మే 19 వ తేదీని ఆఖరు తేదీగా నిర్ణయించారు. పోలింగ్ జూన్ 16 న జరుగుతుంది.

నామినేషనుల పరిశీలన మే 21 న జరుగుతుంది మే 25 వ తేదీలోగా ఉపసంహరించుకోవచ్చును.

గతసారి కాంగ్రెసు 12 స్థానాలకు పోటీ చేస్తున్నది. రెండు నియోజకవర్గాలలో కమ్యూనిస్టులతో పోటీచేస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ హైదరాబాద్, కృష్ణా నియోజకవర్గాలనుండి మరల శ్రీ ఎ. గురువారెడ్డి, శ్రీమతి యం. సూర్యావతిగార్లనే అభ్యర్థులుగా వుంచుతున్నట్లు తెలిసింది.

కార్పరేషన్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులు

మే 25 న నికరజాబితా ప్రకటన

హైదరాబాద్. మే 11 : కార్పరేషన్ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లను మే 25 న వెల్లడించనున్నట్లు తెలుస్తున్నది.

నగర (కాంగ్రెసు) సిటీబోర్డు మే 18 న సమావేశమై 20 వరకు చర్చిస్తారు. 865 దరఖాస్తులను వారు పరిశీలించవలసి వున్నట్లు తెలుస్తున్నది, నగర సిటీబోర్డు ప్రతిపాదనలను ఆమోదించేనిమిత్తము ప్రదేశ్ సివిక్ బోర్డు మే 24 న గాంధీ భవన్‌లో సమావేశమవుతుంది. నగర సివిక్‌బోర్డు ప్రతిపాదనలు ఆశ్చర్యము కలిగించేట్టు వుండగలవని నగర కాంగ్రెసు వర్గీయుల వర్గాలద్వారా తెలుస్తున్నది.

పెద్దఉప్పలగ్రామంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్, మే 11 : హైదరాబాద్ జిల్లా, పెద్దఉప్పలగ్రామంలో నిన్న రాత్రి రెండుఇళ్ళలో అగ్నిప్రమాదం సంభవించింది. అగ్నిమాపకదళం మంటలను ఆర్పివేశారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, మే 11: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మే 13కు బదులు మే 12 న రాజధానికి తిరిగివచ్చి మరల 13న బొంబాయి వెడతారు. మే 18 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మే 14 న రైల్లో బొంబాయివెళ్లి 18 వ తేదీకి తిరిగివస్తారు.

జయలక్ష్మి యాత్రా స్పెషల్, రాజమండ్రి
(స్థాపితం : 1937)
సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
5-6-1964 న రాజమండ్రి నుంచి బయలుదేరును.
చంద్రగ్రహణ స్నానము బదరీ క్షేత్రమందు లభ్యమగును. గంగా పుష్కర స్నానములు కాశి గంగా నదియందున్నూ, ప్రయాగలోను, హరిద్వారమునందున్నూ లభ్యమగును. టూరిస్టు స్పెషల్ కేటేజీలో ప్రయాణము.
వివరములకు :
కె. యల్. యన్. శాస్త్రి, సీతంపేట, రాజమండ్రి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
టెండరు నోటీసు నెం. 1

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు, ఎపిఎస్‌ఆర్‌టిసి, ముషీరాబాదు, హైదరాబాదు వారిచే, వారి ఆఫీసునకు 2-6-64 తేదీ మ॥ 3 గంటలవరకు వేరు వేరు కవర్లలో సీలువేసిన టెండర్లను, పి.డబ్ల్యు.డి., హైవేస్, రైల్వే మరియు మునిసిపాలిటీలయందు రిజిస్టరైన కంట్రాక్టర్ల నుండి కోరబడి, అదేరోజు సా॥ 3-30 కి తెరువబడును.

పరుస నెం.	పని పేరు	కంట్రాక్టు యొక్క క్లాస్	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు మనీ డిపాజిటు రూపం	టెండరు షెడ్యూలు సమర్పించే తేదీ
			రు.నయా పై.	రు.	
1.	హైదరాబాదు సిటీ డిపో యార్డునకు బిటుమినియస్ కార్పెటును ఏర్పరచుట.	K2	5-10	507/-	20-5-64
2.	విజయవాడ, విద్యాధరపురం రీజనల్‌వర్క్‌షాప్‌లందు డి.ఎస్. 8వార్డు అండ్ అయిల్‌స్టోర్సు నిర్మాణము – ఫాబ్రికేటింగ్ సన్నయి & ఎరెక్షన్ ఆఫ్ స్టీల్ స్ట్రక్చర్ ...	లక్సస్	5-10	1400/-	-డిటో-
3.	విజయవాడ, విద్యాధరపురం రీజనల్‌వర్క్‌షాప్పులో వర్క్సు మేనేజరుఆఫీస్టార్స్ ఆఫీసరుకు ఆఫీసు భవనములు నిర్మించుట	K2	5-10	2810/-	-డిటో-
4.	చిత్తూరు జిల్లా, తిరుపతి బస్ డిపోలో కొన్ని అయిటముల వసతుల నిర్మాణము	K2	5-10	751/-	-డిటో-
5.	చిత్తూరుజిల్లా, తిరుపతి బస్ డిపో యార్డులో సారింగ్, మెటలింగ్, మూర్మింగ్ & క్యూరింగ్.	K2	5-10	877/-	-డిటో-

రిజిస్టరుకాని కంట్రాక్టర్లుకూడా టెండర్లు వంపుకొనవచ్చును. కానీ వారికి పనియిచ్చుటకుముందు వారు తమ సాల్వెన్సీ సర్టిఫికేటు, అనుభవము మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లను, దాఖలుపర్చి, తమ పేర్లు రిజిస్టరు చేయించుకొనవలెను. టెండరు షెడ్యూలు ఒకటికి రు. 5-10 చెల్లించి, 1వ అయిటమునకు షెడ్యూళ్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (టి), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి, ముషీరాబాద్ వారినుండియు, 2 & 3 అయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. విజయవాడ వారినుండియు. 4 & 5 అయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎపిఎస్‌ఆర్‌టిసి, గుంటూరు వారినుండియు, పై అయిటము లన్నింటికి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్ వారినుండియు, పనిదినములలో యేనాడైనా పొందవచ్చును.

ఈ పనులకు సంబంధించిన డ్రాయింగులు, 1వ అయిటమునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (టి), ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్ వారినుండియు, 2 & 3 అయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., విజయవాడవారినుండియు, 4 & 5 అటయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎపిఎస్‌ఆర్‌టిసి., గుంటూరు వారినుండియు అన్ని అయిటములకు సూపరింటెండింగు ఇంజనీరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్ వారినుండియు ఆఫీసువేళలో తనిఖీకి లభించును. ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము చెల్లించని టెండర్లు నిరాకరింపబడును. ఎర్నెస్టు సొమ్మును రొకముగా లేక బ్యాంక్ డ్రాఫ్ట్‌ద్వారా ఎఫ్ అకౌంట్సు ఆఫీసరు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్ వారికి పంపవలెను. చెక్కులు అంగీకరింపబడవు.

(సం) ఎం. వి. సూర్యప్రకాశం, సూపరింటెండింగ్ ఇంజనీరు.

ఉద్యోగస్తుడు లేక విలాసవంతుడు



బిన్నీవారి WB275X డ్రిల్ సౌకర్యంగా కొనదగినది

ప్రత్యేకంగా వేడిచేసిన ప్రత్తితో నేయబడిన WB 275 X డ్రిల్ అందంగా ఉంటుంది. ఏళ్ల తరబడి మన్నుతుంది. ఎన్ని ఉతుకులకైనా నిలబడుతుంది. అందమైన ఫినిష్ ఎంత కాలమైనా చెడదు. మార్కెట్‌లో కొనటానికి ఉత్తమమైనది.

SANFORIZED

BINNY & FABRICS

అనుమతితో ఈ పైన బోర్డును ప్రదర్శించే బిన్నీవ్యాపారస్థుల వద్ద మీకు కావలసిన బిన్నీ బట్టలను సంతృప్తికరంగా కొనండి.

BINNY & CO. LIMITED, MADRAS

ది బెంగుళూరు & కర్ణాటక కంపెనీ లిమిటెడ్ బిన్నీ & కంపెనీ లిమిటెడ్, మద్రాసువారి (అంగ సంస్థ)

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ వైశాఖ శుద్ధ విదియ 1964 సం॥ మే 13 బుధవారం బు॥ విదియ సా. 7-13; రోహిణి సా. 7-1; వర్జ్యం ప. 11-57 ల 1-22 దు॥; వర్జ్యం రా. 12-1 ల 1-27 దు.

శు॥ తదియ మే 14 గురువారం గు॥ తదియ ప. 3 48; మృగశిర సా. 4-25; వర్జ్యం రా. 12-3 ల 1-30 దు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవు మొనరించిన
నెరవరి యున్నదియదియు నీ మనంబునకగు దా
పొరులకు నగు సేయుకొనికి
పరాయణము పరమధర్మపథము కెలనన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ వైశాఖ శుద్ధ విదియ బుధవారం

కొత్త ప్రణాళిక

ఒక ప్రణాళికనన్నా, ఒక ప్రణాళికను రెట్టింపుగా చేసుకుని వస్తున్న ప్రణాళికా సంఘం నాలుగవ ప్రణాళిక భారీపరిమాణంలో ఉండాలని నిర్ణయించిందంటే అది సహజం; భారీపరిమాణమనగా ఎన్ని వేల కోట్లో ఇంకా నిర్ధారణ కాకపోయినప్పటికీ, కార్యాచరణ బృందాల పరిశీలనానంతరం అది 20-22 వేల కోట్ల మధ్య ఖరారుకావచ్చు. అయితే ఇప్పటికి మూడు ప్రణాళికలలో చేసిన వ్యయం సాధించిన ఫలితాలను దృష్టిలో పెట్టుకుని చూచినట్లయితే మూడవ ప్రణాళికకు రెట్టింపుగా ఇన్నివేల కోట్లతో నాలుగవ ప్రణాళికను రూపొందించదలచడం కేవలం సాహసమే నవిపిస్తుంది. కనుకనే శ్రీ టి. టి. కృష్ణమాచారివంటి ప్రముఖ ఆర్థిక వేత్తలు వాస్తవపరిస్థితులను జాగ్రత్తగా గమనించి నాలుగవ ప్రణాళిక పరిమాణాన్ని 18 వేల కోట్లకు మించకుండా చూడాలని హెచ్చరించారు. భారత దేశంవంటి పేద దేశం త్వరగా అభివృద్ధిలోకి రావాలన్నా, ఐదవ ప్రణాళిక నాటికి అర్థికాభివృద్ధికృషిస్వయంపోషకం కావాలన్నా వ్యవసాయ పారిశ్రామికరంగాలలో ఉత్పత్తి బాగా పెంపొంది జాతీయ ఆదాయం కనీసం నాలుకు 7½% చొప్పున అయినా పెరిగాలని, అదిగాక ఏటా ఒక కోటి చొప్పున పెరుగుతూ వచ్చే 10 ఏళ్లలో 60 కోట్లకానున్న జనాభాకు కనీస అవసరాలే గాకుండా విద్య, ఆరోగ్యాది సౌకర్యాలు సమకూర్చాలన్నా 22 వేల కోట్ల ప్రణాళిక ఏమంతి ఎక్కువ కాదని కొందరి వాదం. ఇలా దేశపరిస్థితిని ప్రజలఅవసరాలను బట్టి అందనానేసినట్లయితే ఎంత భారీ ప్రణాళిక అయినా భారీగా కన్పించకపోవడంలో వింత లేదు. కాని ఇక్కడ కొన్ని యదార్థాలను ముఖ్యంగా ఖర్చుకుతగ్గ ఫలితాన్ని సాధించడంలో మన వాస్తవపరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక సైజును గురించి ఆలోచించడం అవసరం.

మొదటి రెండు ప్రణాళికలలో పదేసేలకోట్లు ఖర్చుపెట్టాం; మూడవ ప్రణాళికను 10 వేల కోట్లకు పైబడి పెట్టి బడితో కూడా రూపొందించుకొని గత మూడేళ్లలో దాదాపు 8 వేల కోట్లు ఖర్చుపెట్టాం. ఈ మూడు ప్రణాళికలలో వ్యవసాయానికి, పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యమివ్వడం జరిగింది. అయినా ఈ రెండు రంగాలలో తగినంత అభివృద్ధి సాధ్యం కానే లేదు. తృతీయ ప్రణాళిక మధ్యంతర సమీక్షనుబట్టి, ఆహార ధాన్యాల ఉత్పత్తి ప్రకటిత రెండేళ్లలోపెరగకపోగా తగ్గిపోయింది. మూడవ ప్రణాళికలో నిర్ణయించుకున్న 105 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం సాధ్యం కాదనికూడా తేలిపోయింది; అలాగే పారిశ్రామిక రంగంలో ఏటా 11% చొప్పున అభివృద్ధి సాధించాలనుకోగా అది 8%కు మించలేదు. జాతీయాదాయం ఏటా 5% చొప్పున పెరిగేలా చూడాలనుకుంటే, ఏటా 2½%కు మించలేదు ఇక ఉత్పత్తి అర్థికాభివృద్ధి ప్రగతి ఇలా ఉండగా, ద్రవ్యోల్బణం అదుపుతప్పి ధరలు ఆకాశమంటాయి; మధ్యతరగతి, పేదవర్గాల బ్రతుకు మరింత దుర్భరంగా తయారైంది. ఈపరిస్థితిలో 20, లేదా 22 వేలకోట్లతో మరొక ప్రణాళిక తలపెడుతున్నారంటే, ఖర్చుకు తగిన ప్రతిఫలంగా ఉత్పత్తి సాధించే ప్రయత్నము పట్టుదల ఇంతవరకూ మృగ్యమైనందున, ఈ డబ్బంతా దేశంలోకి విరజిమ్మి రూపాయి విలువ మరింత దిగనాసిల్లేట్లు చేస్తారని, ద్రవ్యోల్బణం పరిస్థితి మరింత ఘోరంగా తయారవుతుందని జనం ఆందోళనపడటంలో తప్పలేదు. అసలు నాలుగవ ప్రణాళికకు 20, 22 వేల కోట్లు ఎక్కడనుంచి తేగలరన్నది ప్రశ్న. గతపదహేనేళ్లలో ప్రభుత్వం కొన్ని వేలకోట్ల పెట్టుబడి పెట్టి ప్రభుత్వ రంగాన్ని విశేషంగా పెంపొందించినప్పటికీ ఆరంగంలోని ప్రాజెక్టుల నుండి ప్రభుత్వానికి లభిస్తున్న ఆదాయం ఆశ్చర్యలేదు. అటువంటప్పుడు వచ్చే 10 యేళ్లలో వీటినుండి బార్కీ మొత్తాలను ప్రణాళికలకు సమకూర్చుకోగలమనుకోవడం భ్రమ. కాగా ప్రభుత్వ రంగంలో పెట్టబడికి ప్రజలపై పన్నుల మీద పన్నులు, విదేశాలనుండి అప్పులతోనూ సాధించుకోవలసిందే. ఇప్పటి స్థాయిలోనే పన్నులు ప్రజలను కృంగతీసివేస్తున్నాయి. తృతీయ ప్రణాళికలో కన్నా రెట్టింపుగా అంటే దాదాపు 4 వేల కోట్లకు 4 వ ప్రణాళికలో పన్నులు విధిస్తే ప్రజలస్థితి ఎలాఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇక విదేశీ సహాయం విషయంలో, మూడో ప్రణాళికకాలంలో లభ్యమైన దానికిన్నా ఎక్కువ లభ్యం కాదని ఆర్థికమంత్రి అంచనా; ఇక ప్రైవేటురంగం పరిస్థితి చూచినా ప్రణాళిక పెట్టుబడి విషయంలో ఆశాజనకంగా లేదు. ప్రభుత్వం వేసే పన్నులతోనే గాక, పోసులిజం, జాతీయీకరణ మొదలైన వినాదాలతో ఈ రంగంలో ఉత్సాహం హరించిపోతోంది.

ఈ అన్ని విషయాలను — అంటే గత అనుభవాలను, పరిమాణ పరిస్థితులను, లక్ష్యాల నిర్ణయాలు సాధ్యాసాధ్యాలను, ధనసేకరణ తాహతును గమనించి ప్రణాళికను తగు మాత్రంగా రూపొందించుకోవడం శ్రేయస్కరం. ఇవేమీ పట్టించుకోక ఊహాపై ఆదారపడి అత్యాశతో ప్రణాళిక తయారు చేస్తే అది చెలనిడిచిన నాము అవుతుంది.

విజయవాడలో 117 డిగ్రీలు

విజయవాడ, మే 12: విజయవాడలో నేడు ఉష్ణోగ్రత 117 డిగ్రీలుండింది.

పాక్ కాందిశీకులకు వసతిసదుపాయాలు

దక్షిణాది రాష్ట్రాలకు నందా విజ్ఞప్తి: ప్రాంతీయమండలి సమావేశంలో ప్రసంగం

తిరువేంద్రం, మే 11; తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీకులు కుటుంబాలకు ఇతోధికంగా వసతి సదుపాయాలు కల్పించే అవకాశాన్ని పరిశీలించవలసిందని దేశీయాంగమంత్రి శ్రీ జి. ఎల్. నందా దక్షిణ మండలంలోని రాష్ట్రాలను కోరారు.

కాందిశీకుల సమస్య జాతీయ సమస్య అనీ జాతీయ ప్రాతిపదికమీద మాత్రమే దానికి సమర్థవంతంగా ఎదుర్కొనే వీలు ఉంటుందనీ శ్రీ నందా నేడు ఇక్కడ ప్రారంభమైన దక్షిణ ప్రాంతీయమండలి సమావేశానికి అధ్యక్షులు హోదాలో ఉద్ఘాటించారు. సమావేశం రెండు రోజులపాటు కొనసాగుతుంది.

ఈ సంవత్సరం జనవరిమాసంనుంచి మే 2 వ తేదీవరకూ తూర్పు పాకిస్తాన్‌నుంచి భారత దేశానికి సుమారు 3,11,494 మంది శరణార్థులు వలసవచ్చారని దేశీయాంగమంత్రి వెల్లడించారు.

సమావేశానికి ఆంధ్ర, మైసూరు ముఖ్యమంత్రులే కాక కేంద్ర పరిపాలనాదక్షుడు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా॥ కె. ఎల్. రావు, రెవెన్యూ మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్పా, పుదుచేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్. ఎల్. శీల మొదలైన వారుకూడా హాజరయ్యారు.

శ్రీ నందా తమ ప్రసంగం కొనసాగిస్తూ, అంతమంది కాందిశీకులకు పునరావాసం కల్పించటం ఒక బ్రహ్మాండ సమస్య అనీ దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనటానికి భారత్ బర్మాల భద్రతాసైన్యాలు సంయుక్తంగా అనుమతి తీసుకోకుండానే ఒకరి పరిధులోనికి మరొకరు తరచు ప్రవేశించటం ఉంటారు ఈప్రాంతంలో రుకాణాలు వ్యాపారకేంద్రాలు అక్కడక్కడ ఇండటంవల్ల ఉభయసైన్యాలమధ్య ఇటువంటి సంఘర్షణలు జరిగింది. అయితే దీనికి ఇద్దరి కరుల ఆమోదం ఉన్నది. లేదని తెలియదు

దొంగసొత్తులను తేలికగా సేవారికి ఈ సంఘటనలు ఒక దాయకంగా ఉపయోగపడుతున్నాయి. బర్మా సరిహద్దు భద్రతా సైన్యాలకు బాగా దగ్గరలోవున్న మణిపూర్ (మణిపూర్)లో ఈ అక్రమ వ్యాపారం బోరుగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. సరిహద్దులో జరిగిన సంఘర్షణకు ఈ అక్రమవ్యాపారానికి ఏదో సంబంధం వున్నదేమో స్పష్టంకాలేదు కాని, భారత సరిహద్దులోనికి ప్రవేశించి మొట్టమొదట కాల్పులు జరిపినది కరెన్ తిరుగుబాటుదారులే అని తెలుస్తున్నది. భారత సైన్యాలు ఎదురుతున్న దురాక్రమణ బెదరింపు, మనలను కష్టపడవలసేలా చేసి, దేశరక్షణకు అవసరమైన త్యాగాలు చేసేందుకు ప్రోత్సహిస్తాయి. అంతేకాక మనదేశంలో వసతేమున్న కొన్ని దుష్టశక్తులు మన సమస్యలు తీవ్రతను సంఖ్యను పెంచుతున్నాయి." అని కూడా అయన పేర్కొన్నారు.

కరెన్లతో సంఘర్షణ

చైనా ప్రమేయం?

షిల్లాంగ్, మే 12: ఇటీవల భారత-బర్మా సరిహద్దులోని నీఫా ప్రాంతం తిరాప్‌లో భారత సరిహద్దు భద్రతా సైన్యాలు, బర్మా కరెన్ తిరుగుబాటుదార్ల మధ్య సంఘర్షణ జరిగినట్టు ఇక్కడకు వార్తలు చేరాయి.

మొదటివారు బర్మాప్రభుత్వ సరిహద్దు భద్రతాసైన్యాలకు తెలిసినవారని భావించారు కాని అవ్వడంలేదు కరెన్ తిరుగుబాటుదార్లనీ తెలిసింది.

ఈ సంఘర్షణలో ఎవరెన్ మరణించారనీ, లేదనీ తెలియలేదు. ఏప్రిల్ మూడవ వారంలో ఇది జరిగింది.

సరుకులను కొనుక్కోవటానికి భారత్ బర్మాల భద్రతాసైన్యాలు మందుగా అనుమతి తీసుకోకుండానే ఒకరి పరిధులోనికి మరొకరు తరచు ప్రవేశిస్తూ ఉంటారు ఈప్రాంతంలో రుకాణాలు వ్యాపారకేంద్రాలు అక్కడక్కడ ఇండటంవల్ల ఉభయసైన్యాలమధ్య ఇటువంటి సంఘర్షణలు జరిగింది. అయితే దీనికి ఇద్దరి కరుల ఆమోదం ఉన్నదీ, లేదనీ తెలియదు

దొంగసొత్తులను తేలికగా సేవారికి ఈ సంఘటనలు ఒక దాయకంగా ఉపయోగపడుతున్నాయి. బర్మా సరిహద్దు భద్రతా సైన్యానికు బాగా దగ్గరలోవున్న మణిపూర్ (మణిపూర్)లో ఈ అక్రమ వ్యాపారం బోరుగా సాగుతున్నట్టు తెలుస్తున్నది. సరిహద్దులో జరిగిన సంఘర్షణకు ఈ అక్రమవ్యాపారానికి ఏదో సంబంధం వున్నదేమో స్పష్టంకాలేదు కాని, భారత సరిహద్దులోనికి ప్రవేశించి మొట్టమొదట కాల్పులు జరిపినది కరెన్ తిరుగుబాటుదారులే అని తెలుస్తున్నది. భారత సైన్యాలు ఎదురుతున్న దురాక్రమణ బెదరింపు, మనలను కష్టపడవలసేలా చేసి, దేశరక్షణకు అవసరమైన త్యాగాలు చేసేందుకు ప్రోత్సహిస్తాయి. అంతేకాక మనదేశంలో వసతేమున్న కొన్ని దుష్టశక్తులు మన సమస్యల తీవ్రతను సంఖ్యను పెంచుతున్నాయి." అని కూడా అయన పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికలు: గ్రామాలలో శాంతి భద్రత

అరాచక శక్తులకు ప్రణాళికశాఖ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి హెచ్చరిక

వరంగలు, మే 11: పంచాయతీల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిగారు నిన్న ను ఇక్కడ మాట్లాడుతూ నీతి, నిజాయితీ, సేవాభావం కలవారినే పంచాయతీలకు ప్రతినిధులుగా ఎన్నుకోవాలని రాష్ట్రంలోని గ్రామీణులకు విజ్ఞప్తిచేశారు.

కొడకండ్ల పంచాయతీ సమితిలో అచేగాన్ లో జరిగిన సభలో మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ ఏకగ్రీవంగా ఎన్నికలు జరుగుటవలే పంచాయతీలకు సగము బహుమతులు ఇచ్చేసర్కారని ప్రచారం ప్రవేశపెట్టడాన్ని ఖండించారు. గ్రామాల అభివృద్ధికి సమైక్య కృత, సమష్టి దృష్టి అవసరమని, పోటీ ఈ బహుమతుల పద్ధతి ప్రోత్సహించదని కూడా అన్నారు.

పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామాలలోని ప్రశాంత వాతావరణాన్ని భంగపరచ జూచే కక్షులకు, వర్గాలకు మంత్రి శ్రీ పెద్దమైన హెచ్చరికచేస్తూ వీరిపై ప్రభుత్వం అవసరమైతే గట్టి చర్యలు తీసుకోగలదని హెచ్చరించారు. ఎన్నికలు కావడంలో కొత్త పంచాయతీలు సమష్టి దృష్టితో సమాజ శ్రేయస్సుకు కృషిచేయడం ప్రారంభించాలని, దమ శక్తి సామర్థ్యాలను గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి వినియోగించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

పొగాకు నిల్వల సమస్య పరిష్కారం

కేంద్రమంత్రి శ్రీ రఘు రామయ్యగారి ప్రకటన

గుంటూరు మే 12 అంధ్రలో పొగాకు నిల్వల సమస్యను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం తరఫున స్పష్టమైన వర్తమాన కొన్ని తీసుకోబడుతుందని రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారు నిన్న అంధ్రపత్రిక విలేకరికి తెలియజేశారు. ఈ సందర్భంలో కేంద్ర మంత్రులు యుక్తులు మహామాయిష్ట, రమ్ సుభాగ్ సింగ్‌లు నవే నెల 3 వ వారంలో గుంటూరు రాగిలరని ఇప్పుడు గ్రామోత్పన్న పొగాకు నిల్వల సమస్యమేగాక, ఈ సమస్యను పొగాకు పండించే రైతులు ఏకీటా ఎదుర్కొనకుండా ఒకస్థిరమైన పరిష్కారమార్గాన్ని కూడా నిర్ణయించేయలరని మంత్రి శ్రీ రఘు రామయ్యగారు అన్నారు. వీరు నిన్నసాయంత్రం విమానంలో ఢిల్లీ వెళ్లారు.

యాత్రికులులేని కాశ్మీర్

శ్రీనగర్, మే 12: ఈ కాలంలో కాశ్మీరులోయకువచ్చే యాత్రికులు, వాహనాలు ఇప్పుడెక్కడ కనపడటంలేదు.

సమానత్వ సిద్ధాంతాలు

—ఒక పరిశీలన

(నిన్నటి తరువాయి)

శ్రీ లార్డ్ లయనల్ రోబిన్స్

4

ఇప్పుడు ఆదాయం—సంపద సమానత్వం (Equality of income and wealth) సంగతి చూద్దాము: దీని వ్యవహారాలు విభిన్నమైనవి. పైన చర్చించినట్టుగా ఇది స్థూలమైన ఏకాభిప్రాయానికి వచ్చిన ఆశయసాధనకు అనుసరించే విధానాలమీద విభిన్నాభిప్రాయాలకు సంబంధించినది మాత్రమేకాదు. అసలు ఈ ఆశయం అభిలషణీయం కాదని కొందరు, అవునని కొందరు గట్టిగా వాదించుకొనడానికి సంబంధించినదిగా ఉంది. దీనిని వివరంగా పరిశీలించాలంటే, ఈ సమస్యను కొన్ని విభాగాలుగా విభజించడం మంచిది.

(1) ముందు ఆదాయసమానత్వంగురించి పరిశీలన ప్రారంభిద్దాం. ఇతరత్రా సంగతులు రాకుండా ఉండడానికి గాను, "పని చేసినందున వచ్చే ఆదాయం"గురించి మాత్రమే చర్చిద్దాం. "ఆనార్జితఆదాయం" (Wnearned income లేదా ఆస్తిమీద వచ్చే ఆదాయాన్ని గురించిసంపదల సమానత్వాన్ని చర్చించే సందర్భంలో పరిశీలించుకోవచ్చు.

ఈనాడు అది ఆచరణసాధ్యమనుకున్నప్పటికి, "పనిచేయడంవల్ల వచ్చే ఆదాయాలలో సమానత్వ" ఆశయాన్ని సాధించుకోవాలని ఎంతమంది గట్టిగా కోరుతున్నారో నేను చెప్పలేను. గతంలో చాలామందికి ఈ దృక్పథం ఉండేది. నా చిన్నతనంలో ఇందుకు సంబంధించిన ఆశయాలు రష్యాలో కమ్యూనిస్టు విప్లవఉద్భవాన్నిబట్టి ఏర్పడ్డాయి. చాలామందికి అప్పుడు ఆవిధంగా ఈ దృక్పథం ఏర్పడింది. బెర్నార్డ్‌షా అప్పుడు గట్టిగా దీనినిగురించి వాదించాడు. (కాని ఆయన వృద్ధాప్యంలో, తనమీదకూడా పన్నులభారం విపరీతంగా ఉండన్న కారణాన తనమీద ఆధారపడి జీవించేవారి జీతాలు పెంచడానికి నిరాకరించాడు) ఆ తరం గడిచిపోయింది. ఆ తర్వాత చాలా పరిణామాలు సంభవించాయి. సర్వ సమానత్వం అనే దానిని—దాని అర్థం ఏమైనప్పటికీ—సమర్థించేవారి సంఖ్య తగ్గిపోతూ వచ్చింది. నామట్టుకు నేను, అవసరం దృష్ట్యా కాని, లేదా, నైతిక లక్ష్యాల దృష్ట్యా కాని, సర్వసమానత్వం అనేది ఆమోదయోగ్యమనుకోను.

అవసరందృష్ట్యా చూస్తే, కష్టపడి పని చేసేవారికి—సోమరిసోతులకు; తెలివిగల వారికి—చవటలకు ఒకే రకమైన ప్రతిఫలాన్ని ఇవ్వడానికి హామీ ఇచ్చే వ్యవస్థ నేడున్న పేద రికంతోకూడిన వ్యవస్థకంటె తక్కువ ఉత్పాదకశక్తి కలదిగా ఉండి ఇది తీరుతుంది. విజ్ఞులెవ్వరూ దీనిని సంతృప్తికరమైనదిగా పరిగణించరు. డబ్బు ఇవ్వడమనేది మాత్రమే ప్రోత్సాహకరమనే ధోరణిలో నేను వాదించడంలేదు. శాస్త్రజ్ఞుల, సాంఘిక సంస్కర్తల ఉత్సుకృషి ఫలితం, డబ్బుకు సంబంధించిన ప్రతిఫలాన్ని కోరకుండా ఎన్నో ప్రయోజనకరమైన సమకూరుస్తుందనేదానిని నేను కాదనడంలేదు. కాగా నా వాదన ఏమంటే అనేక ఉద్యోగాలలో అంతర్గతమైన ఇలాంటి విలువ ఉండదు. కృషికి—ప్రతిఫలానికి మధ్య ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ఏదో ఒక రకమైన సంబంధం ఉండనప్పుడు, ప్రసంవ్యాపార రంగంలో దైనందిన వ్యవహారాలు ఉత్తమంగా జరిగిపోగలదని భావించడానికి వీలు లేదు. ఇది ప్రయివేటు ఆస్తి—మార్కెట్ సమాజాలలోనేకాక, కమ్యూనిస్టు స్వేచ్ఛఉన్న సమాజంలోకూడా వాస్తవమని సోవియట్ రష్యా అనుభవాన్ని బట్టి స్పష్టమైనపోయింది.

ఇక నైతికలక్ష్యాల దృష్టితోచూస్తే, సమానత్వ ఆశయం తప్పనిసరి అని నాకు అనిపించడంలేదు. రాబడులను—కృషివల్ల రావలసిన ప్రతిఫలాలను నిర్ధారణలో నైతికంగా ఉండే ప్రత్యేకమైన ఆకర్షణ ఏదీ నాకు కనిపించడంలేదు. అంతేకాదు నేను సమర్థించే అవకాశ సమానత్వానికి, నేను, నిరాకరించే ఆదాయసమానత్వానికి మధ్య స్పష్టమైన వైరుధ్యంకూడా నాకు కనపడుతున్నది. సమానమైన బహుమతులు పొందడానికి సమానమైన అవకాశాలు—అనే దానిలో మేధావులను, సాంఘిక చైతన్యం కలవారిని నిజంగా ఆకర్షించేది ఏమి ఉంది?

(2) పోతే సంపదవల్ల వచ్చే ఆదాయం, ఆస్తి—పొదుపులు కలిగి ఉన్నందున వచ్చే రాబడి సమస్యలు చూద్దాము. ఇందులో సమానత్వానికి సంబంధించిన ఆశయం ఏమిటి?

సంపాదించినదానిని ప్రయివేటుగా నిల్వచేసుకోవడానికి అనుమతించినప్పుడు, కలిగి ఉండడ మనేదానిలో అసమానత్వం అనేది తప్పక వస్తుంది. ఇది ఖాయం. అంతేకాదు. అలా నిల్వచేసుకున్న మొత్తాలను పెట్టుబడిగా పెట్టినప్పుడు తద్వారాకూడా ఆదాయాల అసమానత్వం వస్తుంది; ప్రయివేటు ఆస్తులనేవి, వాటి యజమానుల మరణానంతరం ప్రభుత్వపరం అయ్యే ఏర్పాటు చేసినప్పటికి, ఈ పరిణామాలు తప్పనిసరి. ప్రజలలో పెక్కుమందికి పెక్కు రకాలుగా పొదుపరితనానికి సంబంధించిన అభిలాషలు ఉంటాయి. సంపాదనలలో అసమానత్వం అనేది ఉన్నప్పుడు, ప్రజలలో విభిన్న రకాలుగా పొదుపరితనానికి సంబంధించిన శక్తులు ఉంటాయి: పొదుపు అనేది జరిగినప్పుడు విభిన్నరకాల ఆస్తులు, కిమ్మతులలో విభిన్న రూపాలు పొందుతుంది. మరణానంతరం ఈ ఆస్తి మరొకరి పరమైనప్పుడు, అసమానత్వానికి దారితీసే అవకాశాలు నురికొన్నవి ఉంటాయి. విభిన్నరకాలవారు, విభిన్నమైన వారసత్వాలను పొందుతారు. అయితే, ఇందులో ప్రధానాంశాన్ని మాత్రం స్పష్టం చేసుకోవాలి. అసలు ప్రయివేటు ఆస్తి అనే దానికి అవకాశమిచ్చినప్పుడు ఎంతో కొంతగా అసమానత్వం ఉండడం అనేది తప్పనిసరి. సర్వకాలాలలోను, సర్వ విధాలా సమానత్వం ఉండడమనేది అసంభవం. కనుక, నా పలెనే మీరు కూడా, ఎంతో కొంతగా ప్రయివేటు ఆస్తి ఉండటం మంచిదనేభావంతో ఉన్నప్పుడు, అది వికేంద్రీకృతమైన ప్రోత్సాహం అని పించి, స్వేచ్ఛలకు రక్షణ సమకూర్చగలదని నిర్వహించినప్పుడు, సమానత్వం అనే ఆశయానికి వ్యతిరేకమైన మరొకరకమైన ఉండవలసిన అవస్యకత కలుగుతుంది. చివరకు రష్యాలో కూడా మరణానంతరం వారసులకు ఆస్తి దక్కడమనేది కొంతవరకు అనుమతించారు.

5

దీనినిబట్టి చూస్తే, సమకాలీన పరిస్థితులలో రాజకీయ అవసరాలదృష్ట్యా, అసలు మనిషి పూర్తి సమానత్వం అవునా—కాదా అనేదికాక, ఎంతగా సమానత్వాన్ని అక్కించాలి, ఎంతగా అసమానత్వానికి (అయా రకాల ఆదాయాలు—సంపదలలో) అనుమతించాలి అనేది అసలు సమస్య అవుతున్నది. ఇది అంతగా ఉత్తేజకరమైన ప్రశ్న కాదు. అయినప్పటికీ దీనిలోకూడా వర్చుకు—విభిన్నాభిప్రాయాలకు కావలసినంత అవకాశం ఉంది.

నిర్దిష్టమైన సమస్యలను తీసుకొని పరిశీలన చేయడానికి ముందు, ప్రస్తుతం మన దృష్టిలో ఉంచుకున్న పరిమితమైన ఆశయానికి సంబంధించిన స్థూలమైన అంశాలు కొన్ని నష్టం చేసుకోవలసి ఉంది. ఆదాయాలు, సంపదలలో పూర్తి సమానత్వం ఎంతవరకు తగ్గించడం అనేదానిని మనం సమర్థించగలం అనేది పరిశీలించుకోవాలి. ఇది ఇదమిత్థమైనసమాధానం ఇవ్వగల ప్రశ్న కాదు. ఎందుచేతనంటే, ఈ దృష్టిలో సమానత్వం అనేది విశిష్టమైన అనుబంధాలకు సంబంధించినదిగా ఉంది. అసమానత్వాలలో లెక్కలేనన్ని రకాలు ఉండడం, అందులో కొన్నింటిని మనం సహించదలచడం, కొన్నింటిని సహించకపోవడం కూడా ఇందుకు కారణంగా చెప్పగలవచ్చు. అయితే సమకాలీనమైన వాస్తవిక పరిస్థితులను బట్టి, మనలో కలిగే భావాలకు అనుగుణంగా స్థూలమైన కొన్ని నిర్ధారణలకు మనం రావచ్చునని నేను అనుకుంటున్నాను.

—శేషః

—మే నెల భారతినుంచి

మహారాష్ట్ర మద్యనిషేధ మంత్రి రాజీనామా

బొంబాయి, మే 12: ముఖ్యమంత్రి శ్రీ వసంతరావునాయక్‌తో తీవ్రమైన అభిప్రాయభేదాలు వచ్చినందున మహారాష్ట్ర మద్యనిషేధమంత్రి శ్రీ డి. జి. తాప్పాడ్ రాజీనామా యిచ్చారని తెలుస్తున్నది.

శ్రీ నాయక్ ఇంకా ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేదుకాని రాజీనామాను ఆంగీకరించబోవటానికి యిష్టపడటంలేదని తెలుస్తున్నది.

లేఖలు

విజయవాడకు రైల్వేబిడ్డి

ఆర్యా,

విజయవాడలో మూడు వంతెనలతో కూడిన రైల్వేబిడ్డి నిర్మించుటకు రైల్వే బోర్డువారు అమోదించిరను వార్త చదివి పుర ప్రజలు మహదానందము పొందిరి. సుమారు మూడు లక్షల జనాభా కలిగి, రహదార్ల కూడలియైన నగరములో తూర్పుపడమర పట్టణ భాగములకు, సరైన రహదారివసతి లేనందున నిత్యము పురజనులు, అతిథులు అందరు ఇబ్బంది పడుతున్నారు. పురపాలకసంఘమువారు ఎట్టి ఆలస్యం చేయక, ఏకగ్రీవనిర్ణయం చేయుచు తమ ఆమోదమును వెనువెంటనే రైల్వేబోర్డు వారికి తెలియచేయుట తమ తక్షణకర్తవ్యము

(విజయవాడ) —నలాది. కనకరావు.

* * *

చీపురుపల్లె బస్‌స్టాండు

ఆర్యా,

చీపురుపల్లె శ్రీకాకుళం జిల్లాలో తాలూకా కేంద్రమే కాకుండా ప్రముఖ వ్యాపార కేంద్రం. చీపురుపల్లె సుమారు పదివేల జనాభాతో మేజరుపంచాయతీగా పరిగణింపబడుతున్నప్పటికీ ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక బస్ స్టాండులో విశ్రాంతి భవనం లేకపోవడం శోచనీయం. ప్రయాణికులు ఎండకు ఎండుచు, వానకు తడుస్తూ వానా ఇబ్బందుల ననుభవించుట, బస్‌స్టాండు ప్రక్కనున్నపంచాయతీ కార్యాలయంపుం అధికారులు చూస్తూ కూడా ఏమీ గమనించనట్లు నవర్తిస్తూ తగుచర్య తీసుకొనకపోవడం అత్యంత శోచ్యకరమైన విషయం. చీపురుపల్లె రహదార్ల విషయంలో కూడలి స్థలమగుటచే, శ్రీపురం నుండి శ్రీకాకుళం, విజయనగరం, రాజాం పొందూరు, పాలకొండ, పార్వతీపురం ప్రాంతాలవైపు నిత్యం పయనించే ప్రయాణికులచే జనసమర్థంగా ఉంటుంది. అటువంటి బస్ స్టాండులో ప్రయాణికులకు విశ్రాంతిగృహం లేకపోవడంవల్ల కొఱగానిదే. ప్రస్తుతం బస్ స్టాండులో శిథిలావస్థలో నున్న ప్రయాణికుల విశ్రాంతిగృహాన్ని బాగుపరచి ప్రయాణీకులకు తగుసౌకర్యములు కల్పించుట మీపురుపల్లె పంచాయతీ ధర్మమై ఉన్నది.

(చీపురుపల్లె) —గంటా అప్పిరెడ్డి.

* * *

విజయనగరంజిల్లా

ఆర్యా!

విజయనగరం డివిజను శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు కలిసి ఇటీవల చేసిన ప్రకటనపూర్వదాయకమైనది. ఈ నిర్ణయమును ప్రభుత్వము వారి అనుమతి పొందగలదని ఆశిస్తున్నాను. పరిపాలన సౌలభ్య దృష్ట్యానేమి, ప్రాంతీయ ప్రజల సౌకర్యదృష్ట్యానేమి ఇది చాలా అవసరము.

ముఖ్యంగా మా పార్వతీపురం డివిజను ప్రజలు, శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా నిర్మాయించి తరువాత చాలా చిక్కులనెదుర్కోవలసివచ్చింది. ఈ డివిజను మొదటినుండి అన్ని విధముల విజయనగరం పట్టణముతో సంబంధము కలిగి ఉన్నది. రాకపోకసౌకర్యములోనూ, విద్యా, వ్యాపార సంబంధాలలోనే గాక సూపారి సంస్థలతో నిత్య సంబంధము నేటికీ కలిగియున్నది. మా డివిజనుకు సంబంధించి పోలీస్‌సూపర్నెంటు ఆఫీసు డి.ఇ.ఓ. ఆఫీసు నేటికీ విజయనగరములోనే ఉన్నవి. మా డివిజనునుండి సహకార సంస్థలయిన కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, వినియోగదారుల సహకార సంఘము, మార్కెటింగు సొసైటీలతోనేటికీ కలసి ఉన్నాము. వీటిలో మా సంబంధము విడదీయకూడదనే ఆందోళన నేటికిని జరుగుచున్నది. ఇప్పటికీ శ్రీకాకుళం కేంద్రంగాచేసిన పరిపాలనా వ్యవహారాలతో అనేక అసౌకర్యం పొందవలసి వచ్చుచున్నది. గాన ఈ ప్రత్యేక జిల్లా నిర్ణయం మా డివిజనుకు అత్యవసరం. ఈ విషయం గూర్చి పార్వతీపురం డివిజనులో గల పెద్దలు ప్రభుత్వము వారితో సంప్రదించి, విజయనగరం జిల్లా ఏర్పడుటకు కృషిచేయుట సముచితముగా ఉన్నది.

(పార్వతీపురం) —వంగపండుపోరన్న.

* * *

కందుకూరుబ్లాకు

ఆర్యా,

సమితుల విభజన జాబితా కందుకూరు వారిని ఆశ్చర్యంలో ముంచి వేసింది. తాలూకా కేంద్రం అయిన "కందుకూరు"ను కాదని కొండపి—ఉలవపాడు సమితులలో నిర్మాయించడం శోచనీయము. ప్రెజెరర్, సేఫ్ బ్యాంకింలాంటి అన్ని వసతులు కలిగిన కందుకూరులో బ్లాకు అనేది లేకపోవడం వలన ఇబ్బందులు రావడం మినహా మరే ప్రయోజనము లేదు. కనుక కందుకూరు బ్లాక్ కేంద్రంగా గాక కందుకూరు బ్లాక్ కేంద్రంచేయాలని మనవి.

(కందుకూరు) —సోమనాథ్.

* * *

పల్నాడు బ్లాకులు

ఆర్యా,

నెనుకటడిన ప్రాంతమైన పల్నాడు తాలూకాలోని బ్లాకుల సంఖ్యనుతగ్గించకుండా మూడు బ్లాకులను యథాతథంగా ఉంచుటలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రశంసనీయంగా వ్యవహరించినది. అదే విధముగా ముప్పుండుకూడా ప్రభుత్వమిచ్చే గ్రాంటులు, సహాయము, సబ్సిడీల యందు కూడ

ప్రజాస్వామ్య సామ్యవాదానికి అశోకమెహతా నిర్వచనం

లక్నోలో వచ్చేనెల జరిగే సోషలిస్టుల సమావేశంలో చర్చించబడే వైనం

న్యూఢిల్లీ, మే 11 : శ్రీ అశోకమెహతా అనుయాయులూ, తదితర సోషలిస్టు కార్యకర్తల సమావేశం వచ్చే నెల 10—11 తేదీలలో లక్నోలో జరుగబోతున్నది.

ఆ సమావేశంలో వీరంతా కాంగ్రెస్‌లో చేరాలని తీర్మానించటంతోపాటు, ప్రజాస్వామ్య సామ్యవాదం అంటే ఏమిటో నిర్వచించే ఒక ప్రకటననుకూడా ఆమోది చుతారని తెలిసింది.

ఆ ప్రకటనను శ్రీ అశోక్ మెహతా తయారుచేస్తున్నారు. 1947 లో సోషలిస్టు ఉద్యమంనుంచి విడిపోయి ఏ పార్టీలోనూ చేరకుండా వుండిపోయినవారినికూడా ఆ సమావేశానికి ఆహ్వానిస్తారట.

కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజు, శ్రీమతులు ఇందిరాగాంధి, సుచేతాకృపలాని కూడా సమావేశానికి హాజరుకావచ్చునని తెలిసింది.

సోషలిస్టు - ప్రజాసోషలిస్టు పార్టీల విలీనం

ఇది ఇట్లా వుండగా, ఇటీవల జరిగిన సోషలిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీల విలీనం వల్ల తమ పార్టీ చాలా ప్రయోజనాలు పొందినట్లు ప్రజాసోషలిస్టులు అంటున్నారు.

ఈ విలీన కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఏర్పడిన తాత్కాలిక సంఘంలో పి.ఎస్.పి. కి 14 స్థానాలు, ఎస్. పి. కి 11 స్థానాలు వుంటాయి.

పి. ఎస్. పి. సభ్యత్వం 175 వేలు అనే దానికి ఎస్. పి. అంగీకరించింది. ఎస్. పి సభ్యత్వం 125 వేలు ట. సమైక్యపక్షంలో ప్రస్తుతానికి వారంతా సభ్యులు గానిండడారు.

పి. ఎస్. పి. పొందిన మూడవప్రయోజనం ఏమిటంటే, తాత్కాలికసంఘం ఏర్పడినతర్వాత మహారాష్ట్రంలోని పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ, ఫార్వర్డు బ్లాకు మొదలైన వామపక్షాలకు విలీనకార్యక్రమంతో సంబంధంవుండటానికి ఎస్. పి. అంగీకరించింది.

పోతే ఏకసభాధానం అనుసరించే విషయంలోనే ఇంకా సమాధానం అవేది కుదరలేదు. తాత్కాలికసంఘం ఆ విధానాన్ని రూపొందిస్తుంది. జనసంఘం, స్వతంత్రపార్టీలవట్లా, కమ్యూనిస్టులలో వామపక్షం వారివట్లా, కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సమష్టి ప్రతిపాదనను ఏర్పరచటం వట్లా డాక్టర్ లోహియా నిర్దేశించినవిధానం ఇంకా తగాదాకు మూలంగానేవుంది. భాషా విధానంపై సంకూడా రెండువర్గాలుమధ్య విభేదాలున్నాయి.

పోతే ఈ విలీన కార్యకలాపంలో డాక్టర్ లోహియా పాల్గొనకపోవటం అంతా గమనించారు. మొన్న శుక్రవారం నాడు జరిగిన సమావేశాన్ని ఆయన బహిష్కరించేందుకు ఈనెల 24, న పాట్నాలో జరిగే ఎస్. పి. సమావేశానికికూడా ఆయన హాజరుకారు. అప్పుడు ఆయన అమెరికాలో వుంటారు. ఇక్కపక్షం ఎట్లా పని చేస్తుందో కొన్నాళ్లు బయటనుంచే చూస్తూ వుంటానని డాక్టర్ లోహియా ఈ విలీనపు ఆలోచన వచ్చినప్పుడు అని వున్నారు.

పోలీసు స్థావరాలమీద, ఆయుధగారాలమీద దాడిజరిపారంటూ 30 మంది ఖైదీలపై వచ్చిన ఆరోపణపై గత నెలలో ఆలెప్పోలోని (సిరియా) ఒక సైనిక న్యాయస్థానం విచారణజరిపి, వారిలో తొమ్మిది మందికి మరణశిక్ష విధించింది. మిగతా వారిలో ఒక్కరికి మినహా, అందరికీ రెండేళ్లు మొదలుకొని, యావజ్జీవ కారాగారవాసం వరకూ శిక్షలు వేసింది. ఒక్కరిని విడిచిపెట్టింది. చిత్రం పైభాగాన విచారణ జరిపిన న్యాయమూర్తులను, క్రింద భాగాన ఖైదీలను చూడవచ్చు. —యు. పి. ఐ.]

ఎగుమతుల అభివృద్ధి

ప్రణాళికాసంఘంచే యంత్రాంగం తయారు

న్యూఢిల్లీ, మే 11 : వచ్చే 7 సంవత్సరాలలోను, నాల్గవ ప్రణాళిక ఆఖరులోగా- ఎగుమతులను వీలైనంత ఉన్నత ప్రమాణానికి అభివృద్ధి పరచటానికి అనువైన యంత్రాంగాన్ని ప్రణాళికా సంఘం ఇప్పుడు రూపొందిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ యంత్రాంగం అంతర్జాతీయ వ్యాపారశాఖ సలహా సంప్రతింపులతో తయారవుతుంది.

ఈ యంత్రాంగం, కేవలం ఎగుమతులను ప్రోత్సహించటంతో సంతృప్తి చెందకుండా, ఉత్పత్తి, దేశంలో వినిమయము, మిగుళ్లు, ఎగుమతిపరుకుల నాణ్యాన్ని మెరుగుపరచటానికి తీసుకొనవలసిన చర్యలు, దేశీయ ఉత్పత్తి ఖర్చులతగ్గింపు—వీటికి సంబంధించిన వివిధ విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది.

1970-71 లో ఎగుమతుల ద్వారా రు 1200 కోట్ల ఎగుమతిద్రవ్యాన్ని ఆర్జించటం సాధ్యంకావాలని ప్రణాళికా సంఘం ప్రస్తుత ఆలోచనావెలిబరిచిట్టి తెలుస్తున్నది మూడవప్రణాళిక అంతానికి రు 850 కోట్లు విదేశీద్రవ్యం ఒనగూడవచ్చునని అంచనా వేయబడ్డది.

ఈ విషయానికి సంబంధించిన కార్యాచరణ బృందం తన నివేదికను యింకా సమర్పించవలసి వున్నందువల్ల, యీ లక్ష్యం తాత్కాలికంగా నిర్దేశించబడ్డది భావిస్తున్నారు.

ప్రణాళికాసంఘసభ్యుడు డా. వి. కె. ఆర్. వి. రావు పేర్కొన్న యీ లక్ష్యంపట్ల వ్యాపారమండలి సభ్యుల్లో చాలామంది సముఖభావాన్ని వ్యక్తపరచినట్లు తెలుస్తున్నది.

ఈ లక్ష్యం అత్యాశగా ఉన్నదన్న అంతర్జాతీయవ్యాపారశాఖ దృక్పథం సమంజసంగా లేదని ప్రణాళికాసంఘ సన్నిహితవర్గాలవారు తెలియజేశారు.

శాస్త్రపరిశోధన క్రృషి సమన్వయం

మహలనోబిస్ అధ్యక్షతన సంఘం

న్యూఢిల్లీ, మే 11 : విజ్ఞాన శాస్త్ర, పరిశోధన కార్యక్రమాలకు సౌకర్యం వహించడానికి, వాటిని సమన్వయపరచడానికి ప్రణాళికా సంఘం ఒక అత్యున్నతస్థాయి సంఘమును నియమించబోతున్నట్లు తెలుస్తున్నది.

పారధ్య సంఘంగా అది వుండగలదని, ఆచార్య మహలనోబిస్ దానికి అధ్యక్షుడుగా వ్యవహరించగలరనికూడా తెలియవచ్చింది. ప్రణాళికసంఘం నియమించిన శాస్త్రపరిశోధన కార్యాచరణ బృందాల నాయకత్వం, మరికొందరుసారధ్య సంఘంలో సభ్యులుగా వుండగలరు.

ఈ మువ్వురూ డాక్టర్ హుస్సేన్ జకీర్, డాక్టర్ హోమి జె. భాభా, డాక్టర్ ఘోష్.

కార్యాచరణ బృందాలు ప్రణాళిక సంఘానికి నివేదికలు అందజేసిన మీదట సారధ్య సంఘం నిర్మాణం జరగగలదు. నివేదికల ఆధారంగానే చతుర్థ ప్రణాళికలో శాస్త్రపరిశోధన కార్యక్రమం నిర్ణయమౌతుంది. —ఐ.పి.ఐ.]

నల్లగొండలో వ్యవసాయ ప్రదర్శనం

మంత్రుల హితవు

హైదరాబాద్, మే 11 : నల్లగొండ మునిసిపల్ గ్రౌండ్స్‌లో జిల్లా వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనానికి వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. జలగంరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతూవున్న సమయంలో, సంచలతో వ్యవసాయోత్పత్తులను వృద్ధిపరచడంద్వారా జీవన వ్యయ ప్రమాణాలను వృద్ధిపరచవచ్చునన్నారు.

రైతులు, కుటీరపరిశ్రమలుకూడా విస్తృతం చేసి ఆర్థికపరిస్థితులను అభివృద్ధిపరచుకోవాలన్నారు.

అధ్యక్షస్థానంనుంచి మంత్రి శ్రీ పి. పి. ఘబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతిజిల్లాలోను జిల్లా ఎగ్జిబిషన్ జరగాలన్నారు. భారీప్రతిపత్తులు పూర్తికాగానే ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల స్వరూపమే మారిపోతుందని చెప్పారు.

డెహ్రాడూన్ లో నెహ్రూ విశ్రాంతి

డెహ్రాడూన్, మే 10: ప్రధాని శ్రీ నెహ్రూ మే 23 వ తేదీనుంచి 25 వ తేదీవరకూ డెహ్రాడూన్‌లో విశ్రాంతి తీసుకుంటారని నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ప్రధానమంత్రి ఇక్కడ సర్‌కూట్ హౌస్‌లో ఉంటారు. ఇక్కడ ఉండగా ఆయన ఏ కార్యక్రమాలలోనూ పాల్గొనరు.

1964-65 లో వ్యవసాయోత్పత్తి కార్యక్రమాల ఆచరణ

కేంద్ర, రాష్ట్రాలమధ్య సన్నిహిత కార్యసాధనకు ఎనిమిదిబృందాల పర్యటన

న్యూఢిల్లీ, మే 11 : 1964-65 కు వ్యవసాయోత్పత్తి పథకాలను తయారు కేయటంలోను, వాటిని సమర్థంగా అమలు జరుపటంలోను కేంద్ర, రాష్ట్ర) ప్రభుత్వాలమధ్య సన్నిహిత సహాయ సహకారాలను పెంపొందించే నిమిత్తం, వ్యవసాయోత్పత్తికి సంబంధించిన ఎనిమిది సమస్యలు కేంద్ర బృందాలు, యీ సంవత్సరం మే, జూన్ మాసాల్లో రాష్ట్రాలను దర్శిస్తున్నాయి.

ఇదే విధమైన బృందాలు, గతసంవత్సరం ఏప్రిల్—జూన్‌ల మధ్యరాష్ట్రాల్లో పర్యటించి ఉన్నాయి. అయితే అప్పట్లో, అవి వ్యవసాయ సంబంధమైన కొన్ని ప్రధానాంశాలపై మాత్రం పరిశీలనజరిపి ఉన్నాయి. ఈ సంవత్సరం యీ బృందాలు వ్యవసాయోత్పత్తి, పెరిగిన పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, అడవులు — యీ విషయాలకు సంబంధించిన కొన్ని ప్రధానాంశాలపై గూడా చర్చలు జరుపుతాయి.

ప్రణాళికా సంఘము, ఆహార, వ్యవసాయ శాఖ, సమాజ అభివృద్ధి, సహకారము, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, శాఖలకుచెందిన సీనియర్ ఉద్యోగులు, సాంకేతిక నిపుణ వ్యవహారాల నిబ్బంది ప్రతిబృందంలోను ఉంటారు.

వర్మకారులకు మంజూరైన రుణాలు

చెల్లింపు నిలుపుదల

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 11 : విశాల హైదరాబాదుకు చెందిన చర్మకారులకు మంజూరైన వ్యక్తిగత ఋణాల చెల్లింపు, పరిశ్రమల మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఆదేశానుసారం నిలిపివేయబడినట్లు తెలుస్తున్నది.

'పరిశ్రమల శాఖకం' అనే పద్దు క్రింద రు 1 లక్ష 50 వేల మేరకు ఋణాలు విశాల హైదరాబాదు చర్మకారులకు మంజూరు చేయబడినవి.

కొన్ని లాంచనాలను పూర్తిచేసి నిమిత్తము యీ ఋణాల చెల్లింపు నిలుపుదల చేయబడినట్లు తెలుస్తోంది.

జంటనగరాలలో 1963 లో దాదాపు రు 1 లక్ష, జిల్లాలలో రు 2 1/2 లక్షలు ఋణాలక్రింద యివ్వబడినట్లు కూడా చెప్పబడుతున్నది.

కొన్ని సందర్భాలలో మంజూరైన ఋణాలు చేరవలసిన అసలు వ్యక్తులకు పూర్తిగా అందలేదని, కొన్ని సూత్రమంది దళారులు 'వెయిటింగ్ లిస్టు'లో వున్నారనే ఫిర్యాదులున్నాయి.

జర్నలిస్టులకు తాత్కాలిక సహాయం

వేతన సంఘం పరిశీలనకు నివేదన

న్యూఢిల్లీ, మే 11: తమకు తాత్కాలిక సహాయం లభించేలాగాలంటూ పత్రికా రచయితలు చేసిన విజ్ఞప్తిని ఇదివరకే ఏర్పాటు చేయబడిన వేతన నిర్ణయ సంఘానికి ప్రభుత్వం నివేదిస్తోందని కేంద్ర కార్మిక, ఉద్యోగ వ్యవహారాల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

బొంబాయిలోని ఫ్రీప్రెస్ గ్రూప్ వార్తా పత్రికలలో సమ్మెను గూర్చి అడుగగా, తాము మహారాష్ట్ర కార్మికమంత్రి శ్రీ నరేంద్ర తిల్కేతో మాట్లాడామని, "ఆ సమస్యను పరిష్కరించడానికి ఆయన శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు"ని శ్రీ సంజీవయ్య చెప్పారు. బహుశా కొన్నిరోజులలో ఆ సమస్య యీవారు పరిష్కారం కావచ్చునని కూడా ఆయన తెల్పారు.

ఆ సంస్థల ఉద్యోగుల ప్రతినిధి వర్గం తమను ఇక్కడ కలుసుకున్నదని శ్రీ సంజీవయ్య చెప్పారు. వివాదాన్ని న్యాయస్థానానికి నివేదించవచ్చునని సూచించగా అందుకు వారు వ్యతిరేకించారని, అయితే, వారు మధ్యవర్తి పరిష్కారం కోరుతున్నారని తెల్పారు. సంస్థల విద్యాపాకులు మధ్యవర్తి పరిష్కారానికి సుముఖంగా లేరని కూడా ఆయన చెప్పారు.

ప్రభుత్వానికి వైశ్యుల పూర్తి సహకారం

మాజీ మేయర్ గుప్తా ఉద్బోధ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మే 10 : ఆత్యవసర పరిస్థితి ఇంకా ఉన్నందున ఇదివరలో మాదిరిగానే ఇప్పుడుకూడా ప్రభుత్వానికి తమ పూర్తి సహకారాన్ని యివ్వాలని మాజీ మేయర్ శ్రీ ఎస్. సత్యనారాయణ గుప్తా వైశ్యకులస్థులకు విజ్ఞప్తిచేశారు.

నేటి ఉదయం కవిగూడ వైశ్య హాస్టల్‌వద్ద అంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ రజతోత్సవ సమావేశానికి శ్రీ గుప్తా అధ్యక్షతవహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ జాలూరి వీరేశలింగం సమావేశ ప్రతినిధులు అతిథులను ఆహ్వానించారు. గత 27 సంవత్సరాలలో వైశ్యమహాసభ సాగించిన కృషిని ఆయన సమీక్షించారు.

శ్రీ కాకవర్తి భావనారాయణశ్రేష్ఠి (విజయవాడ) సమావేశాన్ని ప్రారంభించారు. వైశ్యులు మారుతున్న కాలానికి, పరిస్థితులకు అనుగుణంగా సహకారసంఘాలను వెంకొల్పుకుని తమ వృత్తి వ్యాపారాలను జరుపుకోవాలని ఆయన కోరారు. పంచాయితీలు, కార్పొరేషన్లు, శాసనసభ, శాసనమండలుల్లో చేరవలసిందిగా ఆయన వైశ్యులను ఉద్బోధించారు.

సభాధ్యక్షుడు శ్రీ గుప్తా కీ. శే. పాట్టి శ్రీరాములకు జోహార్లు అర్పించారు.

కార్యదర్శి శ్రీ గోలి ఈశ్వరయ్య నివేదికను సమర్పించారు.

అంతకుముందు శ్రీ కొత్తూరి సీతయ్య గుప్తా ఎం. ఎల్. ఏ. పతాకావిష్కరణ కావించారు. శ్రీ పైడా సుబ్బరామయ్యశ్రేష్ఠి 'వాసవి' పతకాన్ని ఎగురవైచారు. ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది.

సాయంత్రం తెలంగాణ, ఆంధ్రప్రాంతాలకు చెందిన వలువురు ప్రసంగించారు. రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బచ్చు గురుమూర్తికి సన్మానపత్రం సమర్పించబడింది.

రహదారి కార్మికులసమ్మె

20 వ తేదీకి వాయిదా

హైదరాబాదు, మే 10 : హైదరాబాద్ కార్మికుల సమాఖ్య హైదరాబాదు విభాగం కార్యవర్గం, ఉపాధ్యక్షుడు శ్రీ కె. పెంటయ్య అధ్యక్షతన సమావేశమై మే 10 వ తేదీన జరుపవలసిన నిరాహారదీక్షను, మే 13 వ తేదీన జరుపవలసిన సూచనాత్మక సమ్మెను మే 20 వ తేదీకి వాయిదా వేయటానికి నిర్ణయం తీసుకున్నది.

ప్రాంతీయ సహాయ కార్మిక కమిషనరు జోక్యం కల్గించుకుని కార్మికులు, డిపార్టుమెంటు అధికారులు సమావేశం కావాలని కోరినందున ఈ నిర్ణయం తీసుకొనబడింది.

హోమియోపతి వైద్య పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 11 : 1964 ఏప్రిల్‌లో, గుడివాడలోని 'ఆంధ్ర ప్రావిన్షియల్ హోమియోపతిక్ మెడికల్ కాలేజి; హాస్పిటల్' తాలూకు ఆఖరు సంవత్సరం విద్యార్థులకు జరిపిన హోమియోపతి బోర్డు వారిపరీక్షలలో క్రింది నంబర్లు (క్రమసంఖ్య) గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి: 11 మాత్రము.

ద్వితీయశ్రేణి: 9 మరియు 12.

పరీక్ష పూర్తిచేసుకున్నవారు: 7 మాత్రం.

సర్జరీలో ఉత్తీర్ణులు: 1 మరియు 13.

ఫీలాసఫీ, ఆర్గానన్‌లో : 1 2 3 5 6 మరియు 13:

మిడ్‌వైఫరీ, గైనెకాలజీ: 1 2 3 5 6 10 మరియు 13.

మెటీరియా మెడికా: 2 మరియు 13.

మెడిసిన్: 1 3 మరియు 10.

న్యూఢిల్లీ, మే 11 : లోకసభ ప్రత్యేక సమావేశంతోపాటు ఈనెల 27 నుంచి రాజ్యసభ సమావేశం కూడా జరుగుతుంది.

ఈ రెండుసభలూ జూన్ 5 వరకూ ఆంటే 8 రోజులపాటు సమావేశమవుతాయి. మే 29 జూన్ 5 న లోకసభలో అనధికార ప్రతిపాదనలు చర్చకు వస్తాయి.

మాలలు సమర్పించి నివేదికలు చదివారు. శ్రీ ఎ.ఎల్.సత్యనారాయణరావు సూపరింటెండింగ్ ఇంజనీరు పంచెల చరిత్రను తెలియచర్చినారు.

పట్టణాలలో మంచినీటికి కనీస సౌకర్యాలు

నర్సపూర్ సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వాగ్దానం

(స్వకీయ విలేఖరి)

నర్సపూర్, మే 10 : రాష్ట్రంలోని ప్రతిబస్తీకి కనీసపు మంచినీటి వసతులు కలిగించడానికిగాను నాల్గవప్రణాళికలో 45-50 కోట్ల రూపాయలు కేటాయించదలచామని, నాల్గవప్రణాళిక ఆఖరులోగా ఈ లక్ష్యం చేరగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఇక్కడ పురపాలకసంఘ కార్యాలయంలో జరిగినసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ప్రసంగిస్తూపుర పాలకసంఘంవారు త్వరితంగా ప్రాథమిక దర్యాప్తులు జరిపించి, సాధ్యమైనంతత్వరగా నీటి సప్లయి పథకం అంచనాలు పంపిస్తే నాల్గవ ప్రణాళికకాలంలో ఈ పట్టణం పథకం అమలుజరగడానికి అవకాశం వుంటుందన్నారు. మార్కెట్ భవనాల నిర్మాణానికి అన్వయ మంజూరుచేయగలనని వాగ్దానంచేస్తూ, నాల్గవ ప్రణాళికకాలంలో సిమెంటురోడ్లకంటె భవనాలకు హెచ్చుమొత్తాలు కేటాయించాలని సూచించారు.

మంత్రులు ఇక్కడికిరాగానే కమిషనరు శ్రీ కె. శేషయ్య, కౌన్సిలర్లు మనమై సస్వాగతమిచ్చారు. మాజీ-అధ్యక్షులు డాక్టర్. పి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతవహించారు. అధ్యక్షులుబాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ పి. లక్ష్మీకాంతం ముఖ్యమంత్రికి, కౌన్సిలర్ శ్రీ వి. సూర్యనారాయణ పురపాలకశాఖామంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు. ఉపాధ్యాయ సంఘానికి చెందిన శ్రీ జె. రామకోటేశ్వరరావు, మండల కాంగ్రెసుకు చెందిన శ్రీ కె. హనుమంతరావు గార్లు మంత్రులకు సన్మానపత్రాలు సమర్పించారు. స్థానిక శాసనసభ్యులు శ్రీ పి. శేషావతారంగారు నర్సపూర్ స్థానికావసరాలను వివరించారు.

శ్రీ ఆల్లూరి సత్యనారాయణరాజుగారి జీవితచరిత్రను శ్రీ రత్నం "ఆంధ్రశ్రీ ఆల్లూరి" అనేపేరున రచించారు. దానిని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కౌన్సిలరు శ్రీ పి. రామరాజు అభినందనాలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి ఈ సభలో ప్రసంగిస్తూ ధరికులు, వ్యాపారులు తమ సొమ్మును చిన్న, పెద్ద పరిశ్రమలను పెట్టుబడిగా పెట్టాలని, సహకార సంఘాలద్వారా ఇందుకుజరిగే కృషిని ప్రభుత్వం ప్రోత్సహించగలదని అన్నారు.

తెలుగు పండితులు

తెలుగువిద్యాలోధనను గురించి ప్రస్తావిస్తూ, ఇందుకింది హెచ్చుమొత్తాలు కేటాయించగలమని, తెలుగు పండితుల ప్రతిపత్తిని తగురీతిని పెంచగలమనికూడా చెప్పారు. ఉపాధ్యాయుల కొరత వున్నందున, ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 60 సంవత్సరాల వరకు నాల్గవ ప్రణాళికాంతంలోగా పెంచడానికి అవకాశం కలదని వివరించారు.

పాలకొల్లులో

ప్రసిద్ధ కాంగ్రెసువాది శ్రీ ఆచంట పెద గోపాలంగారి 61 వ జన్మదినోత్సవం ఇక్కడ అతివైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పురపాలక మంత్రి శ్రీ ఆలపాటిని శ్రీ గోపాలంగార్లను అలంకరించిన రథంమీద వైభవంగా పురవీధులలో ఊరేగించారు. బహిరంగసభకు ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు. వలువురు స్వాగతపత్రాలు సమర్పించారు. చుట్టుపట్ల గ్రామాలవారు సుమారు పదివేలమంది ఈ సభలో పాల్గొన్నారు. క్రియుతులు తుమ్మలపల్లి భద్రం, చింతలపాటి మూర్తిరాజు, నాయుడు వెంకట్రా

రేవు కార్మికులకు వేతన సంఘం

త్వరలో ఏర్పాటు : కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 11 : రేవుకార్మికులకోసం ఒక వేతన నిర్ణయ సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు కేంద్ర కార్మిక, ఉద్యోగ వ్యవహారాల మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ సంఘసభ్యుల పేర్లను, వారు విచారించవలసిన విషయాలను త్వరలో ప్రకటించటం జరుగుతుందని కూడా ఆయన విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

ఇంజనీరింగ్ పరిశ్రమకు ఒకటి లేక రెండు వేతన నిర్ణయ సంఘాలను వేసే సమస్యపై పరిశీలక బృందం నివేదిక వారంరోజులలోగా అందవచ్చునని శ్రీ సంజీవయ్య తెల్పారు. ఆమీదట ఈ విషయంలో ఒక నిర్ణయానికి రావటం జరుగుతుందన్నారు.

బోనస్ సంఘం నివేదికనుగూర్చి మాట్లాడుతూ, దీనిపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చేందుకు "మరికొంతకాలం" పడుతుందని శ్రీ సంజీవయ్య తెల్పడించారు. ఆయితే ఇందుకు ఎంతకాలం పట్టుతుందో ఆయన సూచించలేక పోయారు. ఈ సంఘం సిఫార్సుల మూలంగా ఆర్థికంగాను, ఇతరత్రానుకూడా విస్తృతమైన ప్రభావం ఉంటుందని, ఒక నిర్ణయానికి వచ్చేముందు ఈ విషయాల నన్నిటి పరిశీలించవలసి ఉంటుందనీ అన్నారు. ఈ సిఫార్సులపై పెక్కు రాష్ట్రప్రభుత్వాలు తమ అభిప్రాయాలను అందజేశాయనీ, కేంద్రంలోని ప్రభుత్వశాఖలు వీటిని పరిశీలిస్తున్నాయనీ వివరించారు.

యుద్ధ ప్రాతిపదికపై శరణార్థుల సమన్వయ

కేంద్రమంత్రి శ్రీ త్యాగి వెల్లడి

రాయపూర్, మే 10 : యుద్ధప్రాతిపదికపై శరణార్థుల పునరావాస సమన్వయ, ప్రణాళిక యుద్ధ ప్రాతిపదికపై నిర్వహింపబడుతున్నదని కేంద్ర పునరావాసశాఖామంత్రి శ్రీ మహావీర్ త్యాగి తెలియజేశారు.

శరణార్థుల విషయాల్లో అసమతుల్యతలు తొలంచనాలకోసం వేచివుండకుండా, శీఘ్రగతిన పరిష్కరించుకొనవలసినదిగా తన శాఖలోని ఉద్యోగులకు ఉత్తరువులు యిచ్చి ఉన్నానని శ్రీ త్యాగి తెల్పారు.

ఉదితం



ఆల్-పర్పస్ స్టర్లర్ ఎకనమీ సైజు కొన్నప్పుడు



లిమికాల్ నిర్మాతల నుంచి మీకొక ప్రత్యేక బహుమానం: లిమికాల్ ప్రతి ఎకనమీ సైజు డబ్బా (1.6 కి.గ్రా.—ఒకవారానికి సరిపోయేది) కొన్నప్పుడు ఒక విలువైన ఆల్-పర్పస్ స్టర్లరు ఉచితంగా ఇవ్వబడును. లిమికాల్‌ను మీ కెక్కువగా ఇష్టపడేటంలో ఎన్నుకోండి—చాకొలెట్, నారింజ, లేక అరటిపండు.

లిమికాల్ బరువు తగ్గుటకు, ఆరోగ్యంగా వుండుటకు సురక్షితమైన, ప్రతికరమైన పాదన. పేలించుట నిలకడ. అది మీఆకలిని పూర్తిగా తీర్చువట్టి బాహారం. లిమికాల్ ఒక్కొక్క పర్యాయంపద్దన (4 పెద్ద చెంచాల నిండుగా) సంపూర్ణ ఆహారం. రోజువారీ మామూలు భోజనంతో సమానం కాని, తక్కువ క్యాలరీలతో, (225 గ్రామ్‌లకు 800 క్యాలరీలు) విటమినులు మరియు ఖనిజములు చేర్చబడియున్న లిమికాల్ మిమ్మలను ఆరోగ్యంగాను, బరువును తగ్గించి సన్నముగాను, వీలైనంత రూపంగాను వుంచుతుంది.

లిమికాల్ చాకొలెట్, నారింజ, అరటిపండు రుచులు గల 225 గ్రామ్‌ల సామాన్య-సైజు డబ్బాలలో కూడా లభించుచున్నది.

లిమికాల్ వల్ల సన్నముగాను, నీటుగానువుండండి

shilpi ex 110 TR

మహారాష్ట్ర సరిహద్దు సమస్యల పరిష్కారం

గోవా మరాఠీల విజ్ఞప్తి

మర్గావ్, మే 10: మహారాష్ట్రికు తూర్పున ఆంధ్రలో, ఉత్తరాన గుజరాత్‌లో, దక్షిణాన మైసూరులో ఉన్న సరిహద్దు సమస్యలను సత్వరం పరిష్కరించాలని 45 వ మరాఠీ సాహిత్య సమావేశం నేటిరాత్రి ఇక్కడ కోరింది. దాదా. సాహెబ్– పానవీలను మహారాష్ట్రలో విలీనం చేయాలని కూడా సమావేశం కోరింది.

బెల్గాంలోని మహారాష్ట్ర ఏకీకరణ సమితి నాయకుడు శ్రీ బి. ఆర్. సుక్తాంకర్ ఈ విధంగా తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ బి. సి. కదం ఎం. ఎల్. ఏ. తీర్మానాన్ని బలపరిచారు.

మహారాష్ట్ర ప్రభుత్వం సరిహద్దు సమస్యను ప్రధానికు సంబంధించిన సమస్యగా భావించి దానిని సత్వరం పరిష్కరించాలని తీర్మానం కోరింది.

ఈ విషయమై నెహ్రూ పిలుపునకు సమితి కార్యకర్తలు మే 16 వ తేదీని బొంబాయిలో ఏ. ఐ. సి. సి. పోలు బెలుపల నిరాహార దీక్ష సాగిస్తారని శ్రీ సుక్తాంకర్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ తెలియచేశారు.

సబ్-ఇన్‌స్పెక్టర్ మీద దౌర్జన్యం

కాన్‌స్టేబుల్ అరెస్టు

కోయంబత్తూరు, మే 10: ఒక పోలీసు సబ్–ఇన్‌స్పెక్టర్‌ను ఒక కాన్‌స్టేబుల్ నేడు బజారులో కొట్టాడు. ఆ కాన్‌స్టేబుల్‌ను ఇంతకు మునుపు ఆ సబ్–ఇన్‌స్పెక్టర్ తాత్కాలికంగా ఉద్యోగంనుంచి తొలగించాడు.

సబ్–ఇన్‌స్పెక్టర్‌కు గాయాలు తగిలాయి. కాన్‌స్టేబుల్‌ను శిక్షాస్మృతి 307 సెక్షన్ (హత్యాప్రయత్నం) క్రింద అరెస్టు చేయటం జరిగింది. ఈ సంఘటన తటస్థించినప్పుడు ఇద్దరు అధికార దుస్తులలోనే ఉన్నారు.

మహమ్మద్ ప్రవక్త పవిత్ర అవశేషం

శ్రీనగర్‌లో ప్రదర్శనం

శ్రీనగర్, మే 10: "చర్‌లయార్‌ఉర్స్" పండర్భంలో నేడు ఇక్కడ హజ్రత్‌బల్ మసీదులో మహమ్మద్ ప్రవక్త పవిత్ర అవశేషాన్ని ప్రజలకు ప్రదర్శించారు.

అంతకు ముందు మధ్యాహ్నపూట మసీదులో సామూహిక ప్రార్థనలు జరిగాయి. ప్లెబిస్సైట్‌ఫ్రంట్ ఉపాధ్యక్షుడు సాఫీ మహమ్మద్ అక్బార్–ఉపన్యసించారు.

బ్రిటిష్ రాకుమారి శ్రీమతి అలెగ్జాండ్రా (శ్రీమతి ఆంగస్ ఓగిల్వీ) ఆమె భర్త శ్రీ ఆంగస్ ఓగిల్వీ. వారి పుత్రుడు జేమ్సు రాబర్ట్ బ్రూస్ ఓగిల్వీలను ఈ చిత్రంలో చూడవచ్చు. ఆ పసివాడు 1964 ఫిబ్రవరి 29 వ తేదీన జన్మించాడు. (ఫొటో: యు. పి. ఐ.)

సహకార బ్యాంకులకు స్థానికసంస్థల నిధులు

తరలించడం అవసరమని బందరు సభలో ముఖ్యమంత్రి సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బందరు, మే 10: సహకార బ్యాంకుల డిపాజిట్లను హెచ్చు చేయాలన్న భావంతో స్థానిక సంస్థల నిధులను సహకార బ్యాంకులకు తరలించవలసివున్నదనీ, ఇందువల్ల ఎక్కువ వడ్డీ రావడమేకాక పేదప్రజలకు సహాయంకూడ జరుగుతుందనీ మొన్న ఇక్కడ కేంద్రసహకారబ్యాంకుకృష్ణా నూతన భవనాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

[ముఖ్యమంత్రి ప్రసంగంలో కొన్నిభాగాలు మొన్ననే ప్రచురితమైనవి—సం]

శాసనసభ్యుడు శ్రీ పిన్నింటి నుమిడేశ్వరరావు సహకార సతాకాన్ని ఆవిష్కరించారు.

ఆరోగ్యశాఖమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ బ్యాంకు ఉపాధ్యక్షుడుగా పనిచేసిన కీ. శే. వీరవనేని బసవయ్యచౌదరి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభకు అధ్యక్షత వహించారు.

బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పోలవరపు నాగేశ్వరరావు స్వాగతవచనాన్ని ముఖ్యమంత్రి ప్రభృతులకు సమర్పించారు.

బ్యాంకు వంగ్రహ చరిత్రను బ్యాంకు సంయుక్త కార్యదర్శి శ్రీ కాకర్లమూడి వెంకటేశ్వరరావు సమర్పిస్తూ ఇంతవరకూ సహకార బ్యాంకులు అప్పులున్నవారికి అప్పులు ఇస్తున్నాయి కాని పేద ప్రజానీకానికి తగినంత పదుపాయం చేయడంలేదనే, అందువల్ల గ్రామాలలో వినిమయ సహకార సంఘాల ఏర్పాటుకు, పరపతిసంఘాలద్వారా వ్యవసాయేతర కార్యముల పెట్టుబడులకు ఈ ప్రాంతంలోని అన్ని సెంట్రల్‌బ్యాంకులలోను అధిక డిపాజిట్ల సేకరణకు గతనెల 20 నుంచి ఈనెల 19 వరకు కృషి జరుగుతున్నదనీ వివరించారు.

రిజర్వుబ్యాంకువారు సెంట్రల్‌బ్యాంకుకు లభ్యసాయపరపతికి రు 125 లక్షలు, మధ్యకాలపు అప్పులకు రు 940 వేలు, చేనేత సంఘాలకు రు 332 వేలు ఋణసదుపాయం కలుగజేశామనికూడా తెలిపారు.

బ్యాంకు కార్యదర్శి శ్రీ శీలం సెట్టి శ్రీధరం ఇంతవరకు ఈ బ్యాంకువారు రు 260 వేలు డిపాజిట్లుగా సేకరించినట్లు చెప్పారు.

మంత్రి శ్రీ శివరామప్రసాద్ మాట్లాడుతూ ఇలా అన్నారు: "నా చిన్నతనంలో–8, 9 ఏళ్ళ సమయంలో పట్టాభిగారు ఇక్కడ ఒక బ్యాంకు పెడుతున్నారని విన్నాను. ఇది బాగా పనిచేసి ఇంతప్రసిద్ధికి వచ్చింది. శ్రీ బసవయ్యచౌదరి బ్యాంకు డైరెక్టరుగాను, ఉపాధ్యక్షుడుగాను ఎంతో కృషిచేశారు. రాజకీయాలలో మేముభయులమూ వ్యతిరేకముగా ఉన్నా, కావలసినప్పుడు సహాయం చూపేవారు. ఇటీవల రక్షణసంఘంలో సభ్యులుగాకూడ ఉండి, ధనాన్ని సేకరించారు."

సభాధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ఇలా ప్రసంగించారు: "సహకారోద్యమం, గ్రంథాలయోద్యమం మన స్వాతంత్ర్యోద్యమానికి ఎంతో ప్రోత్సాహం ఇచ్చి, చాలామంది వీరులను తయారుచేశాయి. 1917 లో కృష్ణా బ్యాంకును వెలకొల్పారు. దీని జన్మదాత శ్రీ పట్టాభి సీతారామయ్యగారు. పల్లె ప్రజలను ధనికుల బారిమండి రక్షించి, వారికి పరపతి సౌకర్యం కలుగచేయడానికీ, పల్లెలలో రాజకీయ చైతన్యం కలుగచేయడానికీ ఈ బ్యాంకును వెలకొల్పారు. ఈ రంగంలో కృష్ణా సర్కిల్ కో–ఆపరేటివ్ బ్యాంకు అపురూపమైన సేవచేసింది. పట్టాభిగారికి బందరుపై ప్రత్యేకాభిమానం. అందుచేతనే ఇక్కడ అనేకసంస్థలను ఆయన వెలకొల్పారు. కీ. శే. శ్రీ కె. సి, రమణయ్య నాయుడు కూడ పట్టాభిగారి శిష్యులే. పట్టాభి, రమణయ్య నాయుడుగారలు కలిసి బ్యాంకు ధనాన్ని సంపాదించారు. రమణయ్య నాయుడుగారి మంచి కార్యదీక్షాపరుడు; సంఘనాయకుడు; పరిపాలనాదక్షుడు, ఆయన తర్వాత బ్యాంకు ఉపాధ్యక్షతవహించిన శ్రీ నాగేశ్వరరావు కడుపుంచి దక్షతతో బ్యాంకును నిర్వహిస్తున్నారు."

"ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తను ప్రసంగంలో ఇలా పేర్కొన్నారు"

"రాష్ట్రంలో ప్రథమశ్రేణి బ్యాంకుల కోవకు ఈ బ్యాంకును తీసుకువచ్చిన పాలకవర్గాన్ని అభినందించక తప్పదు. శ్రీ కొల్లవర వెంకటరమణయ్యగారు నాకు బాగా తెలుసు. ఆయన మంచి దక్షుడు; మంచి మిత్రుడు. ఆయన పేరు ఈ భవనానికి పెట్టడం సమంజసంగా ఉంది. నేను 1924 లో హిందూ హైస్కూలులోను, 25 లో నోబుల్ కాలేజీలోను చదువుకున్నాను. బందరులో నేడు కొంత మార్పు వచ్చినా అంత మార్పు రాలేదు. ఈ రేవు అభివృద్ధికి కార్యక్రమం జరుగుతుంది. 3 వ ప్రణాళికలో రేవుల అభివృద్ధికి కొంత తక్కువ కేటాయింపు జరిగింది. ఆ లోపాన్ని 4 వ ప్రణాళికలో తీర్చాలనుకుంటున్నాం. మనకు మంచి రేవులు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు జరిగేది అంత చెప్పుకోతగ్గది కాదు. కాని 4 వ ప్రణాళికలో ఈ రేవు అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయాలనుకుంటున్నాం. అప్పుడయినా ఈ పట్టణం అభివృద్ధి పొందుతుందనే ఆశ.

"సహకారోద్యమం యిప్పటికి బాగా పరిగింది. అయితే ఇంకా మంచి పునాదులపై ఇది వృద్ధి పొందవలసి ఉంది. ఇప్పుడు సహకారోద్యమం వ్యాపించని కార్యక్రమం లేదేమో అనిపిస్తుంది. మనరాష్ట్రంలో రైతులకు సహకారంలో తక్కువ వడ్డీతో అప్పులు ఇవ్వాలనుకుంటున్నప్పుడు రు 150 కోట్లు అవసరం ఉంది. ఇప్పుడు రు 30 కోట్లు అన్నాం. వచ్చే సంవత్సరాలలో రు 45 కోట్లు చేయాలనుకుంటున్నాం. 4 వ ప్రణాళికలో మరింత హెచ్చుచేయాలని భావన.

"సహకార మాతనచట్టం ఇప్పుడు అమలులోనికి వచ్చింది, దీనికి సంబంధించిన నిబంధనలు తూడా కొద్దిరోజులలో ప్రకటించబడతాయి. ఈ నిబంధనల ప్రకారం బ్యాంకులో సభ్యుడుగా చేరదలచిన ఎవ్వరినీ బ్యాంకు సభ్యులు కాదనిచెప్పే వీలుండదు.

"బ్యాంకు డిపాజిట్లను ఎక్కువచేయాలి. రాష్ట్రంలోని ప్రతిబ్యాంకూ ఇందుకు పూనుకోవాలి. హృదయపూర్వకంగా కృషిచేస్తే ఈ కార్యక్రమాన్ని సులభంగా నిర్వహించవచ్చు. స్థానికసంస్థల నిధులను క్రమేపీ సెంట్రల్ బ్యాంకులకు తరలించాలి. ఎప్పుడూ ఒకే రైతుకు అప్పులిచ్చేపద్ధతిపోవాలి. సహకార సంఘంలో చేరిన ప్రతివారికీ అప్పు దొరకగలదన్న విశ్వాసం ఉండాలి. సంఘంలోని బలహీన శక్తులకు–భూములు లేనివారికి, బీదవారికి–సహాయం చేయవచ్చు; చేయాలి. దీనిలో కొంత (రిస్క్) నష్టం వస్తుందనుకొన్నా, సహకార వ్యవస్థపై ప్రజలకువిశ్వాసం కలుగచేయాలి సహకార వ్యవస్థ ఏ కొంతమందికో చెందినది కాదని గుర్తించుకోవాలి.

"మనం వ్యవసాయ కంగానే ఉన్నాం. నన్నకారు రైతులకు రు 18 కోట్లు–సహకారరంగంలో రు 13, ఇతరులకు రు 5 కోట్లు–ఇవ్వాలని భావిస్తున్నాం. నన్నకారు రైతులకు ఈవిడు వడ్డీలేకుండా రు 50 లక్షలు ఋణం యివ్వాలనుకున్నాం. వచ్చే ఏడు దీనిని రెట్టింపుచేయాలని భావిస్తున్నాం. దీని ప్రకారం రైతుకు రు 250 లు ఋణం లభిస్తుంది.

"పారిశ్రామికరంగంలో మనం ఎంతో కృషి చేయవలసి ఉంది. మన రాష్ట్రంలో కొంతమంది కలిసిపెట్టే సంస్థలు బహు కొద్దిగా ఉన్నాయి. ఉన్న డబ్బును భూమిపైనే పెట్టుబడి పెడుతున్నంతవరకు పరిశ్రమలకు వినియోగించడంలేదు. కొంతమంది కలిసి పరిశ్రమలను నెలకొల్పవలసిన అవసరం నేడు ఎంతయినా ఉంది. పారిశ్రామికంగా అభివృద్ధి కానిదే, వ్యవసాయాభివృద్ధిలో ఎంత అభివృద్ధిని సాధించినా రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందదు. పరిశ్రమల స్థాపనలో ఎవరు ముందుకువచ్చినా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిని మీరు వినియోగించుకోవాలి. ప్రభుత్వంపైనే ఆధారపడినంత మాత్రంలో అంతా జరగదు. విద్యుత్తును గురించి పరిశ్రమలు నెలకొల్పదలచేరు ఎంతమాత్రం ఆందోళన చెందనవసరంలేదు. అర్థికంగా అభివృద్ధి పొందితేతప్ప మంచి సమాజాన్ని రూపొందించుకోలేం. అయితేఎంతఅర్థికాభివృద్ధి జరిగినా, మన ప్రాచీన భారత సాంప్రదాయాలను విస్మరించరాదు. సంఘంలోను, ప్రభుత్వంలోను నైతికస్థాయి ఎంతమాత్రం దిగజారి పోకూడదు. దీనినిమనం కాపాడుకోవాలి."

కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

1965 ఆఖరుకు ఆవడిలో మొదటి టాంకు ఉత్పత్తి

కేంద్రమంత్రి రఘురామయ్య విశ్వాసం

మద్రాస్ మే 11: 1965 ఆఖరుకు ఆవడి ఫాక్టరీనుండి మొదటిటాంకు బయటపడుతుంది. సమానాటాంకు తయారు అయి ప్రస్తుతము అది పరిశీలనలో వున్నది. టాంకులకు అమర్చే ఫిరంగులు దేశములో ఇదివరకు నుంచేతయారు అవుతున్నాయి.

కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కె రఘురామయ్య నేడు ఆవడిలో పత్రికా ప్రతినిధుల సమావేశములో దిగుమతి కావలసిన యంత్రాలలో 60% చేరినట్లు 30% స్థానికముగానే తయారు అవుతాయని చెప్పారు.

ఆవడి ఫ్యాక్టరీ పూర్తి అయినప్పుడు యుద్ధానికి పనికినచ్చే సాయుధ వాహనములే గాక రక్షణశాఖకు అవసరమైన ఇతర భారీ ఇంజినీరింగ్ వస్తువులు కూడా తయారు అవుతాయని శ్రీ రఘురామయ్య అన్నారు.

"20 నుంచి 45 టన్నుల మధ్యరకం కంటాంకుల ఉత్పత్తి చేయదలచాం. 13 నుండి 20 టన్నుల టాంకులను. 45 టన్నులకు మించిన టాంకులను కూడా ఫాక్టరీ తయారు చేయగలదు. మధ్యరకము టాంకుకు రు 10 లక్షలు ఖర్చు అవుతుంది" అని శ్రీ రఘురామయ్య చెప్పారు.

భారీ ప్రత్యేకము యంత్రకారము కోలారులో ఏర్పాటు చేసుమన్నట్లు ఆయన తెలియజేశారు.

తిరుచినాపల్లి దగ్గర రైఫుల్ కర్మాగారమును స్థాపించే విషయమై తుదినిర్ణయం జరిగినట్లు కేంద్ర రక్షణ వుత్పత్తిశాఖ మంత్రి శ్రీ రఘురామయ్య చెప్పారు. రక్షణశాఖకు అవసరమైన వివిధ రకాల రైఫుల్సు ఇక్కడ తయారు అవుతాయి. ఫాక్టరీకోసము రాష్ట్ర ప్రభుత్వము 2 వేల యకరాల స్థలమును కూడా సేకరించి వున్నారు.

మద్రాస్, మే 11: కొరుక్కుపేట రైల్వే స్టేషనులో ఇవాళ మధ్యాహ్నం రెండు బోగ్గు వాగనులకు నిప్పు అంటుకున్నది. మంటలను ఆర్పుటకు అగ్నిమాపకయంత్రాలను పిలిపించారు.

ప్రపంచంలోకెల్లా పొడవైన 'కునూ' సైఫన్

జూన్‌నుండి నీళ్లు వదిలేపని ప్రారంభం

భోపాల్, మే 11: ప్రపంచంలో ఇంతకు ముందెన్నడూ నిర్మింపబడనంతటి పొడవైన గొట్టం 'కునూ సైఫన్' వచ్చే జూన్ నెలలో నీళ్ళను వదలడం ప్రారంభిస్తుంది.

ఈ గొట్టం కాంక్రీటుతో చేయబడింది. ఇది ఛాంబల్ కుడివైపు ప్రధాన కాలువను మధ్యప్రదేశ్‌లోని మోరెనా జిల్లాలో 86 87 వ మైలు రాళ్లవద్ద కునూనదిని కలుపుతుంది. ఇది కాలువ మట్టానికి సుమారు 85 అడుగుల దిగువకు వంగి ఉన్నది. నదికి అడ్డంగా 935 అడుగుల పైచిలుకుదూరం వరకుఉన్నది. ఈసైఫన్‌ను ఇటీవలఇంజనీరు పరీక్షించిచూశారు. దీనిద్వారా కోట బరాజ్ నుండి కాలువనీటిని మోరెనా, భిండ్ జిల్లాల నీటి కరువు ప్రాంతాలలో సుమారు 8.50 లక్షల ఎకరాల సేద్యభూమికి వదలవచ్చునని వారు విశ్వసిస్తున్నారు. (ఐ. పి. ఏ.)

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ - నోటిఫికేషన్

ఈ యూనివర్సిటీ వారిచే ముద్రింపబడి ప్రచురణ చేయబడిన యీ క్రింద తెలిపిన పాఠ్యపుస్తకములు యూనివర్సిటీ ఆఫీసు, తిరుపతిలో 15-5-64 మొదలు అమ్మకమునకు లభించును.

1. 1965 ఎస్. ఎస్. ఎల్. సి. మరియు మెట్రిక్యులేషను పరీక్షల డిటెయిల్డు స్టడీకి తెలుగు మరియు సంస్కృత పాఠ్యపుస్తకములు } ఆంధ్ర మరియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములు
2. 1965 ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకై హిందీ పాఠ్యపుస్తకములు } —డిటో—
3. 1965 ప్రీ-యూనివర్సిటీ పరీక్షలకై ఇంగ్లీషు & తెలుగు సెలెక్షనులు (పద్యము మరియు గద్యము) 1964 పరీక్షలకు నిర్ణయించిన పాఠ్యపుస్తకములే 1965 పరీక్షలకుకూడ నిర్ణయించబడినవి } శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి మాత్రము
4. —డిటో— VII ఫారము (అయిటము 3 లోని రీతిగ) } ఆంధ్ర మరియు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములకు
5. 1965 మూడు సంవత్సరాల డిగ్రీ పరీక్షలకు డిటెయిల్డు స్టడీకి తెలుగు సెలెక్షన్లు (పద్యము & గద్యము) 1963 పరీక్షలకు నిర్ణయించిన పాఠ్యపుస్తకములే 1965 కు కూడ నిర్ణయించబడినది } శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రాంతములకు మాత్రము

పాఠశాలలు, కాలేజీలు మరియు స్టూడెంట్స్ కో–ఆపరేటివ్ స్టోర్లకు మాత్రమే పాఠ్యపుస్తకములు సప్లయిచేయబడును.

ప్రైవేటు అభ్యర్థులు పుస్తకముల మొత్తము సొమ్మును చెల్లించి, రిజిస్ట్రారువారికి నేరుగా వ్రాయవచ్చును. ఆర్డరు ఫారములు మరియు యితర వివరములకు స్వంత అడ్రసుగల 25 న. పై॥ స్టాంపువేసిన కవర్లను జతపర్చి అర్థించికొనవచ్చును.

యూనివర్సిటీ ఆఫీసు, తిరుపతి, 2-5-64 } బి. సుబ్బారావు, రిజిస్ట్రారు.



మీరు వుతికే తెల్లటి బట్టలకు టినోపాల్ చేర్చితే ఎంత వ్యత్యాసమో చూడండి. ఎంత ప్రకాశమానమైన తెలుపో, ఎంత అద్భుతమైన కాంతియో! షర్టులు, ట్రౌజర్‌లు, రవికెలు, దుప్పట్లు. టినోపాల్ అదనపు తెలుపువల్ల మీరు వుతికే తెల్లటి బట్టలన్నియు మెరుస్తాయి.

నేడే టినోపాల్ కొనండి—క్రొత్త "ఎల్బర్ ప్రూఫ్ ప్యాక్"లో గలదు! బాల్చీడు బట్టలకు టి చెంచాలో నాలుగో వంతు మాత్రమే చాలు.

కొంచెము టినోపాల్ తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును.

టినోపాల్ డి.ఆర్. గైగీ ఎస్. ఎ. బార్, స్విట్జర్లాండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు.

అరవదేశంలో తయారు చేయువారు: మహ్మద్ గైయిగి లి., పరి వాడి, బరోడా
సేల్సు ఆఫీసు: ఎక్స్‌ప్రెస్ బిల్డింగ్, పర్సిగేట్, బొంబాయి – 1 బి. ఆర్.

Shilpi SGT 227 Tel



మీరు చూశారా?
లేకపోతే
నేడే చూడండి
4 వ, వారం నడుస్తోంది
విజయవాడ ... శ్రీనివాస్‌లో
రాజమండ్రి ... శ్రీకృష్ణాలో

గీతాంజలి వారి
కోహిరా
వహీదా రహిమాన్, విశ్వజిత్, లలితా పాదర్ మొదలగువారు
ఫొటోగ్రఫీ: మూర్తల్ బ్రగంజ్
సంగీతం: హేమంత్ కుమార్
దర్శకత్వం: బిరేన్‌నాగ్
మే 14 నుండి
మ్యాట్నీతో
నెల్లూరు, న్యూ టాకీస్‌లో
హార్ట్ (పొడక్షన్స్) రిలీజ్

SUVARNA

చెఱకు పండించేవారికి న్యాయమైన ప్రతిఫలం

ధరల నిర్ణయానికి సంఘం నియామకం: డా. రామ్‌సుభాగ్‌సింగ్ వెల్లడి

తంజావూరు, మే 10: రైతులకు వెల్లించవలసిన చెరకుధరను నిర్ణయించేందుకు ప్రభుత్వం, రాష్ట్రాలతో సంప్రదించి త్వరలో ఒక సంఘాన్ని నియమిస్తుందని కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ రామ్‌సుభాగ్ సింగ్ యిక్కడ వెల్లడించారు.

ఉత్పత్తి వ్యయాన్నిబట్టి, చెరకులోని చక్కెరబాగాన్ని బట్టి, చెరకు వంగించే రైతులకు డబ్బు చెల్లించవలసి ఉంటుందని పదవతి మంగళంద్వారా చెరకురైతుల మహాసభ ఒకదానికి ప్రారంభోత్సవం జరుపుతూ డా. సింగ్ వ్యక్తపరచేశారు.

దేశంయొక్క ఆర్థిక వ్యవస్థలో పంచదార పరిశ్రమ నిర్వహిస్తున్న ప్రముఖ భూమికను ఆయన యీ సందర్భంలో ప్రస్తావించారు. ప్రణాళికా బద్ధమైన పద్ధతిలో (ఫాక్టర్లు మొదలైన యాంత్రిక పరికరాలను ఉపయోగించటంలాంటి మజూరీ పొదుపు చర్యలద్వారా ఉత్పత్తి ఖర్చును తగ్గించటాన్నిగురించి ప్రభుత్వం యిప్పుడు గట్టిగా యోచిస్తున్నదని కేంద్రమంత్రి చెప్పారు.

గత మూడు సంవత్సరాల్లో చక్కెర ఉత్పత్తి, ఎగుమతులనుగురించిన వివరాలను ఆయన ప్రకటించారు.

జమ్మూ, శ్రీనగర్‌లతో ట్రంక్ డయలింగ్

30 పట్టణాలతో సదుపాయానికి పథకం

శ్రీ నగర్ మే 10: వచ్చేవెండేళ్లలో శ్రీ నగర్, జమ్ములకు దేశంలోని 30 పెద్ద నగరాలకు మధ్య చందాదారుల ట్రంక్ డయలింగ్ సదుపాయాలు కల్పిస్తారు.

ఇప్పుడు తుదిరూపం పొందుతున్న ఒక పథకం క్రింద జమ్ము, శ్రీ నగర్‌లను కాన్పూర్‌లో ఏర్పాటుకానున్న క్రాస్ బార్ ట్రంక్ ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజ్‌తో కలిపి, దానిద్వారా 30 నగరాలతో సంబంధం కలుగజేస్తారు.

శ్రీ నగర్‌ను, జలంధర్ మీదుగా న్యూఢిల్లీతో కలిపే మైక్రోవేవ్ ప్రాజెక్టు చాలా భాగం పూర్తి అయింది. ఈ ప్రాజెక్టు శ్రీ నగర్, ఉదయ్‌పూర్, జమ్ము, పఠాన్‌కోట ఢిల్లీల మధ్య బ్రేక్ బ్యాక్స్ సర్క్యూట్‌లు ఏర్పాటు చేస్తుంది.

అంతేకాక, శ్రీ నగర్‌లోను, రాష్ట్రంలోని ఇతర ప్రధాన పట్టణాలలోనూ ఉన్న ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజీల విస్తరణ కూడా జరుగుతోంది.

పంటినొప్పి వలన గణపతి పనికి ఆలస్యమాయెను



నొప్పికి ఉపశమనకారిగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 'సారిడన్' నొప్పినుండి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా ఉపశమనము కలిగించును. పంటినొప్పి, తలనొప్పి, ఒంటినొప్పి, జ్వరచిహ్నములు మరియు జలుబుకు ఎల్లప్పుడూ సారిడన్‌ను అందుబాటులో పెట్టుకోండి. పెద్దవారికి ఒక బిళ్ల పూర్తియైన మోతాదు; పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల వరకు చాలును.

ఒకే ఒక సారిడన్ 'రోష్'
నొప్పిని పోగొట్టును, నీరసమును, నవోత్సాహమును కలిగించును

ఒకే సారిడన్ బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 నయా పైసలు

'రోష్' తయారు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్టాస్ లిమిటెడ్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Actin gEditor: P. SriRamulu, Phone: Madras: 22244&21747. Hyderabad:42703.